వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 21, జనవరి 2025 16 పేజీలు



## గ్రామ సభలను ఖచ్చితమైన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### లక్ష డప్పుల.. వేల గొంతుల..

# భారీ ర్యాలీ

దద్దరిల్లిన హనుమకొండ జిల్లా కేంద్రం..

వర్గీకరణపై మాట ఇచ్చి తప్పొద్దు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ




2 లో..



హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : సోమవారం హనుమకొండ జిల్లా వేయి స్తంభాల గుడి దగ్గర నుండి అంబేద్కర్ సెంటర్ వరకు వేల గొంతుల లక్ష డప్పుల భారీ ప్రదర్శనతో దద్దరిల్లిందిమాదిగ దండోరా ఆధ్వర్యంలోభారీ ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్ వరకు జరిగినది. అనంతరం మందకృష్ణ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలతో సత్కరించి చేతులు జోడించి నమస్కారం చేయడం జరిగింది.అంతరం మిట్టపల్లి సురేందర్ అధ్యక్షతన సభ ప్రారంభం కాగ తాటికొండ రాజయ్య మాదిగ మాట్లాడుతూ లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమంలో పాల్గొని కృష్ణ మాదిగ తయారు చేసిన భాణము నేను అన్నారు. మాదిగ అస్తిత్వాన్ని కాపాడడానికి కృష్ణన్నతో మాదిగ రిజర్వేషన్ కోసం కలిసి ప్రయాణం చేశానని, మాదిగ సోదరులు కృష్ణ మాదిగకు తోడుగా ఉండడం వలన మాదిగ రిజర్వేషన్ సాధించుకున్నామని అన్నారు.



2 లో..

# వెట్టి చాకిరీ..

మిర్చి చేలల్లో తెల్లారుతున్న అడవి బిడ్డల భవిష్యత్తు..

పలక పట్టక... పని బాట పట్టిన ఆదివాసీ బిడ్డలు..

అమలుకు నోచుకోని బాలకార్మిక వ్యవస్థ చట్టం...

సోయి లేని విద్యాశాఖ అధికారులు..

భూస్వామి పైన చర్య తీసుకోవాలని ప్రజా సంఘాల డిమాండ్...

ములుగు జిల్లా ప్రభాత వార్త :

అ..ఆ ల ఓనమాలు దిద్దాల్సిన ఆ చిన్నారి చేతులు మిరప తోట సాల్లల్లో పిచ్చుక గూళ్ళు కడుతుంది.. బడిబాటకు బుడిబుడి అడుగులు వేయాల్సిన చిన్నారి తల్లిదండ్రుల వెంట మిరప చెట్ల కింద సేద తీరుతుంది.బడిలో ఉండాల్సిన ఆమె బాల్యం తల్లిదండ్రుల పేదరికం వల్ల మిరప తోటల్లో మగ్గుతున్నది.కూలి పనికి వెళితే తప్ప పిడికెడు గంజి మెతుకులు గొంతు దిగని కడు పేద కుటుంబాలు వారివి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తున్నామంటూ చెబుతున్న కాకి లెక్కలు వీరి బతుకు జీవన చిత్రం అద్దం పడుతుంది. రెక్కాడితే గాని డొక్కనిండని వలస కూలీల జీవిత వ్యధ కథ ఇది...తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా చిన్నతనం నుంచే గిరిజనుల కుటుంబాల్లో పిల్లలు కూలీలుగా మారుతూ కుటుంబ పోషణ భారాన్ని మోస్తున్నారు.



16లో..

### ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు

# అందేలా చర్యలు

హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను క్షేత్ర స్థాయిలో తనిఖీ

శాయంపేట, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా పకడ్బందీగా సర్వేను చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శాయంపేట,పత్తిపాక గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్షేత్ర స్థాయిలో సర్వే బృందాల పనితీరును తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.

### కార్యకర్తలు అందరూ

# సమన్వయంతో పని చేయాలి..

2 లో..



ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా నాయకులు కృషి చేయాలి...

రిపబ్లిక్ డే రోజున ఊరూరా జెండా కార్యక్రమాన్ని నిర్వహించాలి...

రిపబ్లిక్ డే సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలు ప్రారంభం...

ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందేలా నాయకులు చూడాలి..

రేషన్ కార్డులు అనేది నిరంతర ప్రక్రియ : మంత్రి సీతక్క

గోవిందరావుపేట ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సోమవారం నాడు చల్వాయి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క ..

# లక్ష డప్పుల వేల గొంతుల భారీ ర్యాలీ

మొదటిపేజీ తరువాయి

పృధ్విరాజ్ యాదవ్ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ న్యాయమైన డిమాండ్ మేధావులు అంటున్నారని, తాను సీక్రెట్ ఏజెంట్ను కాదు వయోలెంట్ ఏజెంట్ అన్నారు. నమిండ్ల శీను మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాట ఇచ్చిందంటే ఏబిసిడి రిజర్వేషన్ ఎన్ని సెక్తులు అడ్డువ వచ్చినమన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏబిసిడి వర్గీకరణ చేసి తీరుతుందని అన్నారు. కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖు రోజున వేల గొంతుల లక్ష డప్పులు సభను విజయవంతం చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ భారతదేశంలో ఒక్క మాల కులం తప్ప అన్ని కులాలు ఏబిసిడి వర్గీకరణకు మద్దతు తెలిపాయ అని అన్నారు. ధర్మం న్యాయం సమాజం మొత్తం మాదిగల వైపు ఉన్నదని, ఒక మాల కులం మాత్రమే ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేక పోరాటం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో జెడ్పీటిసి స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు వచ్చానంటే మాదిగ సోదరులఅండ దండలతోనే జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీలో ఏబిసిడి వర్గీకరణ చేసిచేరుతామని గత నోటిఫికేషన్ లోనే ఏబిసిడి వర్గీకరణతో ఉద్యోగ నియామకాలు చేస్తామని ప్రకటించి మాట తప్పారని అన్నారు. కానీ మాట నిలబెట్టుకోకపోగా మాల కులస్తుల ఒత్తిడికి తలొగ్గి ఏబిసిడి వర్గీకరణ చేయలేకపోతున్నారని అన్నారు. భారతదేశంలో అన్ని కులాలు మతాలు ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా ఉన్న ఈరోజు మనం రోడ్డెక్కి వర్గీకరణ కోసం పోరాడుతున్నామంటే ఒక్క మాల కులం మద్దతు ఇవ్వకపోవడం వల్లే అని భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఒక్క మాల కులం వివేక్ వెంకటస్వామి ఆరోజు అడ్డుతలగగా ఇప్పుడు వారి కుమారులు అడ్డుతగులుతున్నారని అన్నారు. అంతేకాకుండా ఒక్క వివేక్ వెంకటస్వామి కుటుంబంలోనే మూడు పదవులు ఉన్నాయని కర్ణాటకలో మల్లికార్జున్ ఖర్గే కుటుంబానికి మూడు పదవులు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీలో సోనియాగాంధీ కుటుంబానికి మూడు పదవులు ఉన్నాయా అని ,మిగతా ఏ కులాలకు మూడు పదవులు లేవని అన్నారు. మాజీ రాష్ట్రపతి కే ఆర్ నారాయణ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజశేఖర్ రెడ్డి రేవంత్ రెడ్డి ఇప్పుడున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగానే ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కవి గాయకులు మిట్టపల్లి సురేందర్, పృథ్వీరాజ్ యాదవ్, మంద కుమార్ మాదిగ, బొట్ల బిక్షపతిమాదిగ ,మంద కుమార్ మాదిగ, ఏపూరి సోమన్న, చెలిమల సుధాకర్ మాదిగ, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నమిండ్ల శ్రీనివాస్ ,ఆరూ రీ రమేష్ కొండేటి శ్రీధర్ ,తాటికొండ రాజయ్య ,మెట్టు శీనన్న మాదిగ , గోనెప్రకాష్ రావు, బుర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరీ...

మొదటిపేజీ తరువాయి

పుస్తకాలు పట్టాల్సిన చేతులతో సుత్తెలు, తట్టలు, భుజానికి సంచులతో పంట పొలాల్లో కనిపిస్తున్నారు. ములుగు జిల్లాలో మిరప సాగు ఎక్కువగా ఉండే మంగపేట, ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలంలోని పలు ప్రాంతాలలో వలస కూలీలను ఒరిస్సా, ఛత్తీస్గడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి ఈ ప్రాంతాలకు మిరప తోటల్లో పనికి తీసుకువస్తారు. ఇలా వలస కూలీలను పనికి తీసుకువచ్చే వారిలో అత్యధికంగా పెద్ద మొత్తంలో వ్యవసాయం చేసే రైతులే ఉంటారు. చిన్న కమతాల రైతులు స్థానికంగా ఉండే కూలీలతోనే పనులు చేపిస్తారు. పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుంచి కుటుంబాలతో కదలివచ్చే గిరిజనులే ఎక్కువ.. దీంతో బడి మానేసిన వారిలో వీరి పిల్లలే ఎక్కువగా ఉంటారు. తల్లిదండ్రులు పనిలో నిమగ్నమై ఉంటే కొందరు పిల్లలు వారికి సహాయంగా ఉంటారు, మరికొందరు పిల్లలేమో చెట్ల కింద పడుకుంటారు. ముఖ్యంగా పంట చేన్లలో మగ్గుతున్న బాలలపై స్థానికంగా ఉండే అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెడితే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసిన వారవుతారని విద్యావంతులు అంటున్నారు.

**మిర్చి చేలల్లో తెల్లారుతున్న అడవి బిడ్డల భవిష్యత్తు..**



**కొర్స.నరసింహమూర్తి, ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు.**

జాతిని సవాలు చేస్తున్న సమస్యలల్లో అతి ప్రధానమైన సమస్య బాలకార్మిక సమస్య. ఇంకా ఇది కొనసాగుతూనే ఉంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వాలు వివిధ చర్యల్ని చేపడుతూనే ఉన్నాయి . అయితే ఇది సామాజికఆర్థిక సమస్యతో ముడిపడి వున్నది. దారిద్ర్యంతోనూ, నిరక్షరాస్యతతోనూ కూడిన సమస్య ఇది . దేశాన్ని పట్టి పీడిస్తున్న బాల కార్మిక వ్యవస్థను గురించి అధ్యయనం చేసి చేపట్టవలసిన చర్యలను సిఫారసు చేయమని 1979 లో గురుపాదస్వామి ఆధ్వర్యంలో ఒక కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆధునిక సమాజానికి అందనంత దూరం లో బ్రతుకుతున్న ఆదివాసీలు విద్యకు కూడా వందల మైళ్ళ దూరంలోనే ఉన్నారు. ఈ విషయం మంగపేట మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలో మిర్చి చేనులో మగ్గుతున్న ఆదివాసీ బిడ్డల బ్రతుకులను చూస్తే అర్థం అవుతుంది. కూటి కోసం పొట్ట చేత్తో పట్టుకొని ఆంధ్రప్రదేశ్, చతీస్గడ్ రాష్ట్రాల నుండి ప్రతియేటా ఆదివాసీలను మంగపేట మండలానికి రైతులు తీసుకు వస్తారు. ఈ క్రమంలో తల్లితండ్రుల తో పాటు తమ పిల్లలను కూడా తమ వెంట తీసుకొస్తారు.

**బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు.**

**జె.ఓంకార్, జిల్లా బాలల సంరక్షణ అధికారి.**



బాల కార్మికులుగా పంట పొలాల్లో, ఇతర ప్రాంతాల్లో, ఇళ్లల్లో వెట్టిచాకిరి చేస్తున్న పిల్లలకు విముక్తి కల్పించేందుకు ఆపరేషన్ స్మైల్11 కార్యక్రమం జనవరి 1 నుంచి 31 వరకు నెలరోజుల పాటు నిర్వహిస్తున్నాం. చిన్నారులను పనికి పెట్టుకున్న యాజమాన్యాల నుంచి రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం లేదా చదువుపై ఆసక్తి ఉన్న పిల్లలకు చదువు నేర్పించేందుకు ఇతర శాఖల అధికారుల సహకారంతో చర్యలు తీసుకుంటున్నాము. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వసతి గృహాలకి తరలిస్తున్నాం. ఇప్పటివరకు 25మంది బాధిత బాలలను రక్షించాం. పనుల నుంచి విముక్తి కలిగించేందుకు 1098 లేదా 100 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలి. 18 ఏళ్లలోపు పిల్లలతో పని చేయించవద్దు. పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు.

# పేదలకు ఇళ్ల స్థలాలు అప్పగించాలి

**సమస్య పై రెవెన్యూ అధికారులు స్పందించాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం.**

**బడే.నాగ జ్యోతి గారు , బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ జెడ్పీ చైర్మన్**

**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :**

కాటాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు వెంటనే ఇంటి స్థలాలను కేటాయించాలని ములుగు మాజీ జడ్పీ చైర్ పర్సన్ , బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ఈ సమస్య పై కాటాపురం గ్రామానికి చెందిన ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ఆమె జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టీఎస్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాడ్వాయి మండలంలోని కాటాపురం గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు 2023లో ఇళ్ల స్థలాలను అప్పటి ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. సర్వే నంబర్ 147 లో 108 మంది నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున ఇంటి స్థలాలను మంజూరు చేశారన్నారు. ఇంటి స్థలాలను అర్హులైన లబ్ధిదారులకు అప్పగించే సమయంలో ఎన్నికలు రావడంతో ఇళ్ల స్థలాలను వారికి అప్పగించడంలో జాప్యం జరిగిందన్నారు. ఇప్పటికి మండల రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో నేటికీ లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను అందుకోలేక పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. ఈ విషయమై స్పందించిన కలెక్టర్ 15 రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మాజీ జడ్పిటిసి సభ్యులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు పులి నర్సయ్య, పుల్లూరి గౌరమ్మ ,మాజీ ఎంపీటీసీ దానక నర్సింగరావు, పిఏసీఎస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, సయ్యద్ హుస్సేన్, సాయిరి లక్ష్మీనర్సయ్య, లంజపెల్లి రాంబాబు పుల్లూరి రమ తో పాటు 50 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మూడు రూపాయల నష్టం తో మధ్యాహ్న భోజనం లో కోడిగుడ్లు అందించలేము, ఏఐటియుసి

**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :** ఈరోజు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా గోవిందరావుపేట మండల కేంద్రములో గల మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మండల విద్యాశాఖ అధికారి గారికి వినతిపత్రం అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ కార్మికులు పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచకుండా విద్యార్థులకు రెండు కూరలు మూడు కోడిగుడ్లు ఎలా అందిస్తారు. అన్నారు. దానితో పాటు కోడి గుడ్ల ధరలైతే కొండెక్కి కూర్చున్న సమయంలో మూడు రూపాయల నష్టం తో ఎలా అందించాలని అన్నారు.

అందుకే కోడిగుడ్లు పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేయాలని అలా చేయలేని పక్షంలో కోడిగుడ్లు నేటి నుండి పాఠశాలలో అందించ లేమని స్పష్టం చేసారు. ఇంకా అనేక సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామల రమ, పి సరోజన, ఆడెపు లక్ష్మి, గోపిదాసు నిర్మల, స్వరూప, ఉమ, సమ్మక్క, స్వరూప, భారతమ్మ, మల్లక్క, మునెమ్మ, కొమురమ్మ, కుమారి, సేరి సమ్మక్క స్వప్న, కాయితాల కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలి...

విచ్చేసి ప్రతి ఒక్క కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో చురుకుగా పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ పదవులను కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ పదేండ్లు అధికారంలోకి ఉన్న లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే 53000 ఉద్యోగాలను భర్తీ చేశాం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఐ.టి.డి.ఏ. పరిధి నుండి గిరిజన ప్రాంతాల్లో ఇండ్లు ఎక్కువగా వచ్చేలా మాట్లాడడం జరిగిందని, రిపబ్లిక్ డే సందర్భంగా ఊరూరా జెండా పండుగ నిర్వహించాలని, రిపబ్లిక్ డే పండుగ రోజున నాలుగు పథకాలు అమలులోకి వస్తున్నాయని రైతు భరోసాతో సంవత్సరానికి 12000/ రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు సంవత్సరానికి 12000/ రూపాయలు, రేషన్ కార్డులు లేని వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం అని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా అదే రోజున ప్రారంభిస్తారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ప్రజల్లోకి కార్యకర్తలు చొచ్చుకొని పోవాలి అని ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నాయకులు అడుగులు వేసి అరులైన వారికి ప్రజాపాలన పథకాలు చేరే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలి అని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపు ప్రభుత్వం పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని, అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అలాగే రైతు భరోసా కూడా నూతన సంవత్సరం సందర్భంగా రైతులకు అందిస్తాం అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా అందిస్తాం అని కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను



ఉంటానని, ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన శైలజకు తోటిపూర్వవిద్యార్థుల ఘనసన్మానం

గార్ల, జనవరి20 ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రు టెక్నాలజికల్ యూనివర్సిటిలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టాపొందిన తోటి పూర్వ విద్యార్థిని తోటి పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా విద్యనేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలతో సత్కరించిన అనంతరం తోటి మిత్రురాలు డాక్టర్ దాసరి శైలజను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తోటి మిత్రుడు కట్టారమేషన మాట్లాడుతు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో 10వ తరగతి



కలిసి చదివి ఉన్నత చదువుల రీత్య జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో తోటి మిత్రురాలు దాసరి శైలజ డాక్టరేట్ పొందడం, ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేయడం మాకెంతో గర్వంగా ఉందన్నారు. గురువుల నేర్పిన విద్యతో పాటు భవిష్యత్ పాఠాలతో ఎందరో ఉన్నతస్థాయిలో ఉన్నారని, కత్తి వినోద్ ఉద్యోగరిత్య డెన్మార్క్‌లో ఉంటు ఆత్మీయ సమ్మేళనానికి వీలుకల్పించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, శంకర్‌రావు, ఇబ్రహిం ఆర్మీలో దేశానికి సేవలందిస్తున్నారని, అనిత, వసంత ఉపాధ్యాయు లుగా విద్యాసేవలం దిస్తున్నారని, మిగితా మిత్రులు వివిధ రంగాలలో స్థిరపడి విద్యనేర్పిన గురువులు గర్వపడేవిధంగా ఎదగడం మామిత్రులందరికి గర్వంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో గురువులు, పూర్వవిద్యార్థులు, తదితరులున్నారు.

## ఉపాధ్యాయులపై దాడి సమాజంలో విలువల పథనానికి నిదర్శనం

మహబూబాబాద్‌రూరల్,జనవరి20,ప్రభాతవార్త:



ఉపాధ్యాయులపై అకారణంగా జరుగుతున్న దాడులు సమాజంలో విలువల పతనానికి నిదర్శనమని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా తక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడికి నిరసనగా మండలంలోని బ్రహ్మణపల్లి పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర క్రీయాశీలమైందన్నారు. నేటి సమాజంలో విలువలు నానాటికి దిగజారిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులపై దాడి చేయడం వల్ల విద్యార్థుల ముందు ఉపాధ్యాయులకు విలువలేకుండా పోతుందని అన్నారు. దీనివల్ల అంతిమంగా విద్యార్థులు నష్టపోతారన్నారు. ప్రధానోపాధ్యాయునిపై దాడికి పాల్పడ్డ దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రు, ఉపాధ్యాయ బృందం మౌనిక, సూర్యప్రకాష్, పవన్‌రాజ్, శ్రీదేవి, సూర్యతేజ, శంకర్, శృతి తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలను వెంటనే విడుదల చేయాలి

మరిపెడ,జనవరి20,ప్రభాతవార్త:



గ్రామాలకు నిధులు కేటాయించడం ద్వారానే అభివృద్ధి సాద్యమవుతుందని, గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన పాత బకాయిలు వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో సి.హెచ్ వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1992 భారత ప్రభుత్వం 73,74రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు కొన్ని అధికారాలు, విధులు, హక్కులు ఏర్పడ్డాయని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో సైడ్ డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి దోమలు స్వైర విహారం చేయడంతో ప్రజలకు డయేరియా, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ జబ్బులు సోకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిధులు కేటాయించి బలోపేతం చేయాలని లేనియెడల దశలవారి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. మండల నాయకులు బాణాల రాజన్న, రామన్న, వెంకన్న, వీరేంకులు, నరేష్, వెంకన్న, రాంబాబు, శ్రీనివాస్, వెంకన్న, మల్లయ్య, కేతమ్మ, ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

**-పి.వి.ఆర్.ఎన్ శాస్త్రీ**

మరిపెడ,జనవరి20,ప్రభాతవార్త:

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఆటల్లో గెలుపు ఓటములు సహజమే అని టిఆర్ఎస్ పార్టీ నాయకులు పివిఆర్ఎన్ శాస్త్రీ అన్నారు. సోమవారం మండలంలోని గిరిపురం గ్రామంలో అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ నిర్వహించారు. క్రీడల్లో మొదటి బహుమతి ఉల్లెపల్లి టీం రూ.10,016, రెండవ బహుమతి గిరిపురం అంబేద్కర్ యువసేన రూ.5016, మూడవ బహుమతి మాదారపు పరుశురాములు టీం రూ.2016లతో పాటు మెడల్స్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుందని, స్నేహ సంబందాలు మెరుగుపడుతాయన్నారు. క్రికెట్ కిట్టు దాత సోమ శ్రీనివాస్, మెడల్స్ దాత పట్ల మల్లయ్య, మహేందర్, ఉపేందర్, రాంబాబు, శ్రీకాంత్, నవీన్, గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలి

మరిపెడ,జనవరి20,ప్రభాతవార్త:



జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలకు అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించి సభలను విజయవంతం చేయాలని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. విదుల్లో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసభల్లో ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. లబ్ధిదారుల జాబితాను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల అధికారిణి పరిమి, విజయ, ఎంఈవో అనితాదేవి, మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్, గ్రామంపచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిజెపి మండల నూతన అధ్యక్షులుగా నక్క శివకృష్ణ

**-బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జంపాల శ్రీను**

గార్ల, జనవరి20 ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మణ్ నారాయణ సిఫారస్ మేరకు బిజెపి గార్లమండల నూతన అధ్యక్షులుగా పోచారం గ్రామానికి చెందిన నక్క శివకృష్ణ, మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జంపాల శ్రీను నియామకమైనట్లు మండలపార్టీ తెలిపింది. నియామకం చెందిన నూతన అధ్యక్షులు నక్క శివకృష్ణ మాట్లాడుతు పార్టీ నిబంధనలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి నావంతు కృషి చేస్తానని, అధ్యక్ష నియామకానికి సహకరించి కృషి చేసిన మండల నాయకులు, జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వర్లు, మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్ జైన్, జిల్లా నాయకులు జశ్వంత్ ఠాకూర్, తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గార్ల రాంపురం సమీపంలో పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి, యువత ఉపాధి, స్థానిక రైల్వేస్టేషన్‌లో కనీస వసతుల సౌకర్యం, స్టేషన్ అభివృద్ధికి, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు అందరి సహకారంతో కృషిచేస్తానన్నారు. బయ్యారంలో ఉక్కుపరిశ్రమ స్థాపనకు కృషి చేస్తానని పెర్కొన్నారు. మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్, జిల్లా నాయకులు జశ్వంత్ ఠాకూర్, తోడేటి నాగరాజు, మండల నాయకులు వెంగలి బుచ్చిబాబు, దూవా, చల్లానరేష్, గణేష్‌నాయక్, అజ్మీర రాము, దేవేందర్, తదితరులు వారి నియామకం పట్ల హర్షంవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## గ్రామసభలకు ప్రతిఒక్కరు విధిగా హజరై సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జనవరి20 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేయనున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంధిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇంధిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు వంటి వాటిపై ఈనెల21 నుండి 24వ తేది వరకు మండల పరిధి 20 పంచాయితీలో నిర్ణయించిన తేదీల వారిగా నిర్వహించే గ్రామసభలలో ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ మంగమ్మ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల21న బాలాజీతండా, శేరిపురం, పోచారం, కోట్యానాయక్ తండా, మర్రిగూడెం, పెద్దకిష్టాపురం, ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, 22న పుల్లూరు, ముల్క నూరు, సీతంపేట, రాంపురం, 23న చిన్నబంజరా, చిన్నకిష్టాపురం, సత్య నారాయణపురం, బుద్దారం, మద్దివంచ, రాజుతండా గ్రామ పంచాయి తీలలో, 24న బిఆర్ఎన్ తండా, గార్ల, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, ఆయా గ్రామపంచాయితీ కార్యాలయాల్లో నిర్వహించనున్న గ్రామ సభలలో ఆయా పంచాయితీ పరిధి గ్రామాల ప్రజలు విధిగా పాల్గొని అర్హులైన వారు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పెర్కొన్నారు.

## తాడిచర్ల కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం

**దాతల సహకారంతో ఏర్పాటు**

మల్హర్ రావు, జనవరి 20, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ దేవి మాట్లాడుతూ మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాలు, అసోసియేషన్ సభ్యులు, మరియు వివిధ ట్రస్ట్ సభ్యుల యజమానులు, దాతలు సేవ భావ దృక్పథంతో ముందుకు వచ్చి మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్రావు, దాతలు కుక్కడపు అశోక్, కొత్తగొల్ల కుమార్ మరియు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్హర్ మండల బిజెపి అధ్యక్షుడిగా బండ శ్రీకాంత్

మల్హర్ రావు, జనవరి 20, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన బండ శ్రీకాంత్ పటేల్ బిజెపి పార్టీ నూతనమండలాధ్యక్షుడి ఎన్నికయ్యారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గ లోని అన్ని మండలాల్లో నూతన అధ్యక్షులను నియమించింది దానిలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా బారతీయ జనతా పార్టీ ఎదుగుదల కోసం కష్టపడి పని చేస్తున్న యువ నాయకుడు బండ శ్రీకాంత్ పటేల్ ను గుర్తించి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బండ శ్రీకాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహరించిన బారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు , రాష్ట్ర నాయకులు చల్లా నారయణ రెడ్డి మరియు జిల్లా రిటర్నింగ్ అధికారులు అయ్యన్న గారి భూమన్న మండల రిటర్నింగ్ అధికారి బొమ్మన భాస్కర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని బండ శ్రీకాంత్ తెలిపారు.

# కాటారం వార్త

## ఉపాధ్యాయునిపై దాడిని ఖండిస్తున్నాం

*మహాముత్తారం, జనవరి 20, ప్రభాతవార్త*



రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, తుక్కుగూడ జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములపై దాడిని ఖండిస్తూ, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్(డీటీఎఫ్) మహాముత్తారం మండల శాఖ అధ్యక్షులు జాటోత్ రామ్‌సింగ్ తెలిపారు.

## హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌ను పరిశీలించిన జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం

*మహాముత్తారం, జనవరి 20, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం సోమవారం పరిశీలించారు. బృందం సభ్యులు డాక్టర్ ఆనంది సత్యకుమార్,డాక్టర్ కిరణ్ పాటిల్ పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, వైద్య సేవల అంశాలను అడిగారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, జిల్లా ప్రోగ్రమింగ్ అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, ప్రమోద్, స్థానిక వైద్యులు సందీప్, క్వాలిటీ మేనేజర్ శరత్,డీపీవో చిరంజీవి, డిడిఎం మధుబాబు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్‌లు జ్యోతి, ఏఎన్‌ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై దాడిని ఖండించిన డిటిఎఫ్ నాయకులు

*కాటారం, జనవరి 20, ప్రభాతవార్త*



రంగారెడ్డి జిల్లా హెచ్ఎస్ తుక్కుగూడ పాఠశాల ప్రదానోపాధ్యా యులు రాములుపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఐక్య సమితిగా ఏర్పడి దాడి దోషులను శిక్షించాలని డిమాండ్ చేపట్టారు. నిరసన కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని డిటిఎఫ్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.రమణా రెడ్డి, ఏ.తిరుపతిలు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో శాస్త్రీయ ధృక్పథాన్ని నెలకొల్పుతూ, సమాజానికి విలువలు అందించే విద్యావ్యవస్థలో భాగమైన విద్యా సంస్థలలో ఇలాంటి దాడులు జరుగడం శోచనీయమని పేర్కొన్నారు. ఇలాంటి దాడులు ఏరూపంలోనైనా ఎక్కడనైనా జరిగినట్లయితే ప్రభు త్వాలు వెంటనే స్పందించి దోషులను శిక్షించాలని లేనట్లయితే సమా జంలో విలువలు ధ్వంసం జరిగి వేగవంతంగా సమాజాన్ని అంద కారంలోకి తీసుకెళ్తారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంఆదాడి దోష లను అరెస్ట్ చేసి శిక్షించాలని, మరోక్కమారు పేర్కొంటూ, లేనట్లయితే ఈపోరాట కార్యక్రమాలు ఇంకా కొనసాగుతూనే ఉంటాయని పేర్కొన్నారు.

# గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారంగా నిర్వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

*పలిమెల, జనవరి 20, ప్రభాతవార్త*



నేటి నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం పలిమేల మండలంలో రేషన్ కార్డులు, రైతు భరోసా, గ్రామసభలు నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆందోళన చెందొద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళపై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రతగా బాధ్యతగా గ్రామసభలు సజావుగా నిర్వహించాలని సూచించారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సిలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హులను స్వీకరించాలని, గ్రామ సభలలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజువారి ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, తహసీల్దార్ అనిల్, వ్యవసాయ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసమే అసత్యపు ఆరోపణలు

**-అర్హులందరికి రేషన్ కార్డులు వస్తాయి..**

**-రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది..**

**-ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దు..**

**-గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహిస్తారు..**

**-యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్**

*కాటారం, జనవరి 20, ప్రభాతవార్త*



ఇటీవల విడుదలైన జాబితాలో పేరురాని వారు ఆందోళన చెందొద్దని రేషన్ కార్డుల పక్రియా నిరంతరం కొనసాగుతుందని జాబితాలో పేరులేని వారు మళ్ళి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని, చివరి అర్హునికి అందేవరకు రేషన్ కార్డులా జారీ ఉంటుందని, కుల గణన, పాత రేషన్ కార్డులా ఆధారంగా ప్రస్తుత పేర్లు నమోదు చేశారని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అందజేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఉందని సంబంధిత శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి పత్రిక ముఖ్యంగా తెలిపారని తెలియజేశారు. కొన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వంపై, మరియు మా నాయకులు మంత్రి శ్రీధర్ బాబు పై బురదజల్లే ప్రయత్నం చేస్తూన్నారని, ప్రజలని తప్పుతోవ పట్టించి రాజకీయ లబ్ది పొందడానికి అసత్య కథనాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఎవరు అధర్యపడొద్దని, మరో రెండు మూడు రోజుల్లో ప్రతి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జాబితాలో పేరు రానీ వారు మరల దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి చివరి అర్హుడివరకి రేషన్‌కార్డు అందిస్తామని అన్నారు.

## మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలి

*మహాదేవపూర్, జనవరి 20, ప్రభాతవార్త*

వర్గీకరణ కోరే వారిని బహిష్కరించాలని సభ్య సమాజాన్ని కించపరిచే విధంగా, అదేకాకుండా సుప్రీంకోర్టు తీర్పులు తప్పుపడుతూ మరియు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఫిర్యాదు చేశారు. వారివెంట సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్యక, లింగాల సమ్మయ్య, తూటిచేర్ల దుర్గయ్య, మంథని రవితేజ, కొలుగూరి శ్రీకాంత్, లింగాల సుశాంత్ తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-కాటారంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ ర్యాలీ**

**-ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన కాటారం పోలీసులు**

*కాటారం, జనవరి 20, ప్రభాతవార్త*



ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని కాటారం పోలీసులు హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కాటారం పోలీస్ స్టేషన్‌లో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్‌లకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను చేరవేయవద్దని సూచించారు. డ్రైవర్లు తప్పనిసరిగా తమ వాహన డ్రైవింగ్ లైసెన్స్‌లను, వాహన ధృవీకరణ పత్రాలను విధజగా వాహనాల వెంట అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. పోలీసులకు వాహన తనిఖీలలో సహకరించాలని అన్నారు. వాహన చోధకులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని వివరించారు. కాటారం ప్రధాన కేంద్రంగా మహదేవపూర్ వైపునకు గల ఆటో డ్రైవర్లు, గంగారం, ధన్వాడ, జాదరావుపేట, గూడూరు అలాగే చింతకాని, కొత్తపెల్లి తదితర రూట్లలో గల ఆటో డ్రైవర్లను పిలిపించి వారికి రోడ్డు భద్రత నియమ నిబంధనలను వివరించారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలను అతిక్రమించిన యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కాటారం పోలీస్ స్టేషన్ నుంచి ఆటో ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు సంయమనంతో డ్రైవర్లు వ్యవహరించాలని, ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహిరించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులను వాహనాలలో ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరించినట్లయితే 100నెంబర్‌కు డయల్ చేసి వివరాలు తెలియజేయాలని కోరారు. తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ ఎస్ఐ హేమలత, సివిల్ పోలీసులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# జయ థియేటర్ రోడ్ లో నడక యాతన...!

## ఫుట్ పాత్ లను ఆక్రమించుకున్న వ్యాపారులు

## ఇబ్బందుల్లో పట్టణ ప్రజలు

*( పరకాల ప్రభాతవార్త )*

పరకాల పట్టణంలోని జయ థియేటర్ లో కాలినడకన వెళ్లాలంటే పాదాచారులు జంకుతున్నారు. జయ డీలక్స్ థియేటర్ రోడ్ లో రోడ్డుపై నడవాలన్నా, రోడ్డు దాటాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొవాల్సిన పరిస్థితి నెలకొంది. నుండి వెళ్లాలంటే వృద్ధులు, మహిళలు,పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వెళ్తుంటే ఎటువైపు నుంచి వాహనం వచ్చి ఢీకొంటుందోనని భయం ఆవరిస్తుంది. పరిసర మండలాల నుంచి నిత్యం వందలాదిమంది పరకాల పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఆసుపత్రులు, వస్త్ర దుకాణాలు, కిరాణా దుకాణాలు, ఎరువులు, సిమెంటు తదితర కొనుగోళ్ల కోసం ఆయా ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఆస్పత్రులు, ఎలక్ట్రికల్, హోల్ సేల్ వ్యాపారాలు ఈ రోడ్డులోనే ఉండడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ రోడ్డులో ఒకవైపు దుకాణదారులు పూర్తిగా రోడ్డును ఆక్రమించుకొని సామాన్లు పెట్టుకుంటారు. మరో పక్క చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు రోడ్డును ఆక్రమించడంతో ఒక వాహనం రోడ్డుపై నిలబడితే మరో వాహనం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డుపై అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి.ఫుట్ పాతుల అక్రమ నతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు రయ్, రయ్ మని దూసుకుంటూ పోతుండడంతో రోడ్డుపై నడవాలంటే జయ డీలక్స్రోడ్డులో వెళ్లాలన్నా అవస్థలు పడుతున్నారు. ప్రతి ఆదివారం జరిగే సొంత రోజు అయితే పరిస్థితి మరి దారుణంగా ఉంటుంది. చిరు వ్యాపారులు నడిరోడ్డు పైనే కూర్చుంటారు. దీంతోపాటు నడి రోడ్డుపైనే పండ్ల బండ్లు పెడతారు. ఎవరైనా ఇదేమిటని అడిగితే బండ్లవారు బెదిరింపులకు పాల్పడుతుంటారు. జయ థియేటర్ రోడ్ లో ప్రతినిత్యం గ్రామీణ ప్రాంతాల ట్రాఫిక్ అవస్థల పాలవుతున్నారు. దుకాణదారులు, చిరు వ్యాపారులు ఆక్రమించుకున్న ఫుట్ పా త్ లను అక్రమన చేర నుండి విడిపిస్తే సురక్షితంగా నడిచి వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ఈ తరహా ఏర్పాట్లు లేకపోవడంతో కొందరు కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. మరి కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ నిలిచి పోవడం వంటి కూడా చోటు చేసుకుంటున్నాయి.రాజధాని ఎదుట వాహనాల పార్కింగ్ తో బేజారు... జయ థియేటర్ రోడ్డు లో రాజధాని టీ ప్యాలెస్ ఉంది. టీ తాగే నిమిత్తం వచ్చిన వారి వాహనాల పార్కింగ్ తో ఎదురవుతున్నాయి. టీ ప్యాలెస్ ముందు నడి రోడ్డుపై వాహనాలు నిలుపుతున్నారు. టీ ప్యాలెస్, మరోవైపు దుకాణాలు ఉండడంతో నడవలేని పరిస్థితి నెలకొంటుంది. రాజధాని టీ ప్యాలెస్ ముందు నుండి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జయ థియేటర్ రోడ్డు దుకాణాల ముందు రేకులను తొలగించి ట్రాఫిక్ నియంత్ర´ణకు ఈ రోడ్డులో ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నియమించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.






## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

*పరకాల జనవరి 20( ప్రభాత వార్త )*

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, పారదర్శకంగా లబ్ధి చేకూరుతుందని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలకు అందేలా చూడాలని అన్నారు.నేటి నుండి ఈ నెల 24 వరకు పరకాల మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు 4 చోట్ల ప్రజా పాలన గ్రామసభలు ఉంటాయన్నారు . ఈ గ్రామ సభలో ప్రజా పాలన ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో ఇదివరకు లిస్టులో పేర్లు లేనట్లయితే ఈ గ్రామ సభలో అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరడం ఎంత ముఖ్యమో, అనర్హులకు అందకుండా వృధా కాకుండా చూడడం కూడా చాలా కీలకమని తెలిపారు. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి నాలుగు కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించిందన్నారు.ఈ కార్యక్రమాన్ని నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పాల్గొని ఈ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని. ప్రజలు ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## డివైడర్ ను పెంచండి బిజెపి నేతల వినతి

*పరకాల జనవరి 20 (ప్రభాత వార్త )*

వెల్లంపల్లి రోడ్డులో డివైడర్ పై (కట్ రౌతు) తో నిర్మిస్తున్న క్రమంలో దామెర చెరువువద్ద వున్న యూ టర్న్ చిన్నగా ఉండి తరుచూ ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా ఆట్టి యూ టర్న్ ను 30 ఫీట్లుకు పెంచాలని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బిజెపి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, పరకాల కౌన్సిలర్ రాజ్ పురోహిత్ జయంత్ లాల్, పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ మాట్లాడుతూ దామెర చెరువు క్రాస్ వద్ద ఉన్న యూటర్న్ 15 ఫీట్లకు మాత్రమే ఉందన్నారు. అక్కడ తరచూ ప్రమాదాలలో జరుగుతున్నాయని,యూటర్న్ చేసే క్రమంలో ప్యాసింజర్ ఆటోలు, గూడ్స్ ఆటోలు, కార్లు, ట్రాక్టర్, పెద్ద వెహికల్స్ లకు యూటర్న్ తీసుకునే క్రమంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండి టర్న్ చేసే క్రమంలో ఇబ్బందికార పరిస్థితి ఏర్పడుతున్నాయని తెలిపారు. దీంతో వెనుక వైపు నుంచి వచ్చే వాహనాలు ఒకరికొకరు ఢీకొని ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. తక్షణమే పురపాలక సంఘం కమిషనర్ ్పస్పదించి డివైడర్ ను 30 ఫీట్లకు వెడల్పు చేసి , ప్రజలకు, వాహనదారులకు సహకరించగలరని బిజెపి పట్టణ శాఖ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా అధ్యక్షుడు, పరకాల కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, నాయకులు మార్త బిక్షపతి, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, వెలిశెట్టి శారద, దామ సతీష్, వీర్ల సమ్మయ్య, మెంతుల సురేష్, ముత్యాల దేవేందర్, గాజుల రంజిత్, ఆకుల శ్రీధర్, సంఘ నరేష్, కానుగుల గోపీనాథ్, ఆర్పీ సంగీత, కంటాత్మకూర్ మాజీ సర్పంచ్ శివకుమార్, సుంకరి సత్యనారాయణ, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






## కలెక్టర్ ప్రావీణ్య గారిచే అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్య గారిచే తెలంగాణ సైకాలజిస్టుల సంఘం డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ అప్పయ్య గారు మరియు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ హన్మకొండ డిస్టిక్ ప్రెసిడెంట్ గంగిశెట్టి శ్రీవిద్య గారు,కార్యదర్శి దొమ్మేటి కళ్యాణి గారు, ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి గారు, మరియు డాక్టర్ శివుడు గారు, బుడిగం సునీత గారు తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య మాట్లాడుతూ సైకాలజీ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని రక్షణ ఆరోగ్య, విద్య, వైద్య శాఖలలో సైకాలజిస్ట్రేషన్ నియమించాలని సైకాలజిస్ట్ల సేవలు అమూల్య మైనవని ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ గారికి తెలపడం జరిగింది.



## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*జనవరి 20, ప్రభాతవార్త బాలసముద్రం :*




నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రోగ్రాం మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలియజేశారు. తమ డిపో పరిధిలోని జమ్మికుంట వేలేరు అయినవోలు పర్వతగిరి సంగేమ్ కిలా వరంగల్ హనుమకొండ హసన్పర్తి అమలాపూర్ వరంగల్ మండలాల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యం కొరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. తమ డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం ,ఖిలావరంగల్, హనుమకొండ, హసన్ పర్తి, కమలాపూర్, వరంగల్ మండలాల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యం కొరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ పరిధిలోని మండలాల ప్రజలు తాము సూచించిన సమయంలో 9959226049 కు ఫోన్ చేసి తమ విలువైన సూచనలను, సలహాలను అందించి మరింత సౌకర్యవంతమైన ప్రయాణంతోపాటు, డిపో అభివృద్ధికి సహకరించాలని డిఎం భూక్యా ధరంసింగ్ కోరారు.

## ఫ్రూట్ బే షాప్ ను ప్రారంభించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి

*జనవరి 20, ప్రభాతవార్త బాలసముద్రం :*

హన్మకొండ చౌరస్తాలో ఈ రోజు నూతనంగా పి.ప్రేమ్ కుమార్ ఏర్పాటు చేసిన ఫ్రూట్ బే షాప్ ను రిగీదీతి చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, ఆర్టీఏ అఫీషియల్ మెంబర్ పల్లకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హెలిమెంట్లు పంపిణీ చేసిన

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :** ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం లోని రవాణా శాఖ కార్యాలయం లో శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమములో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతొ కలసి హెలిమెంట్లను పంపిణీ చేశారు. ఈ సదర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం వల్ల ప్రమాద ఘటనలు చోటుచేసు కుంటున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు



నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికి వారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువ రించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, పలువురికి హెల్మెట్ లు అందజేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా లో నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డి ఎస్ పి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణ

గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు.
**21** నుండి నిర్వహించే గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం.
లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ.
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
.జనవరి **26** నుంచి నాలుగు నూతన పథకాల అమలు.
జిల్లా ప్రజలు ఎలాంటి అపోహలను నమ్మొద్దు.
గ్రామ సభలకు జిల్లా ప్రజలు సహకరించాలి.
కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు. నెంబర్ **1800 425 7109**
ని సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.
జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :** నేటి నుండి 24 వరకు గ్రామ సభ లనిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగినదని, దరఖాస్తు తీసుకుంటామని, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హు లందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, అందుకు గాను ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందని, 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించ నుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023 24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగు తుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, గ్రామ సభలో అభ్యంత రాలను స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభలో అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభల్లో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించక పోయినా గ్రామాల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్య దర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ములుగు వార్త

## కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కదం తొక్కిన కల్లుగీత కార్మికులు

..కాంగ్రెస్ ప్రభుత్వం
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి
.కలెక్టర్ ఆఫీస్ ముందుమహా ధర్నా కలెక్టర్ అధికారికి
వినతిపత్రం అందచేత



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ రాష్ట్ర కమిటీపిలుపు లో భాగంగా డి ఎల్ ఆర్ పంక్షన్ హాల్ నుండి 200 మంది తో ర్యాలీగా మెయిన్ రోడ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు పోయి అక్కడ ధర్నా కార్యక్రమం చేసి కలెక్టరేట్ అధికారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. అనంతరం రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగాహాజరై న జిల్లా అధ్యక్ష కార్యదర్శి పులి నర్సయ్య గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ గుండెబోయిన రవి గౌడ్ లు మాట్లాడుతు వృత్తి చేస్తున్నా అందరికి ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా సెప్టి మొకులు. బైక్ లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ కల్లు గీత సమస్య ల పైన ఇప్పుడు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత ప్రభుత్వం లో అసెంబ్లీ లో మాట్లాడిన విదంగా రద్దు అయినా సొసైటీ లు పునరుద్ధరణ చేసి ట్రి సర్టిఫికెట్ లు జారీ చేయాలనీ అన్నారు. సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు. తాడి కార్పొరేషన్ నిధులు తక్షణమే విడుదల చేయాలనీ ఎక్స్ గ్రేషియా విధానం సులభతరం చేయాలనీ అన్నారు. తాటి చెట్ల పెంపకం కోసం జీవో నంబర్ 560 ప్రకారం ప్రతి సొసైటీ కి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కొని ఇవ్వాలని యాభై సంవత్సరాలు నిండిన ప్రతి కల్లు గీత కార్మికునికి ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పింఛన్ 4 వేలు ఇవ్వాలని ఎరులై పారుతున్న బెల్ట్ షాపులను రద్దు చేయాలనీ అన్నారు. జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలనీ అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనాగీత కార్మికుల సమస్య లు పరిష్కారం చేయాలనీ లేనిచో పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు. సమస్య ల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని గీత కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో లోడే శ్రీనివాస్ గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్.జక్కు రాజు గౌడ్. కాసగాని స్వామి గౌడ్. ఐలుమల్లుగౌడ్.బండపల్లి సాంబయ్య గౌడ్.బుర్ర జనార్ధన్ గౌడ్ దేసిని రమేష్.బుర్ర ప్రభాకర్ గౌడ్. కోటగిరి సురేందర్ గౌడ్. పులి రమేష్ గౌడ్. మూల రత్నాకర్ గౌడ్. గునిగంటి శోభన్ గౌడ్. మండ రాజు గౌడ్.అరెల్లి వెంకన్న గౌడ్.దొమ్మటి రాజసమ్మయ్యగౌడ్. మునిగాల బాబు గౌడ్. అరెల్లి రవిగౌడ్.తడుక బీష్మ గౌడ్ తో పాటు 200 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

## టీఎస్ మిస్స క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ కు సంబంధించిన 2025 క్యాలెండర్ ను పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం ఆవిష్కరించారు. టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి సర్వర్ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాలెండర్ ఆవిష్కరణలు పలువురు ముఖ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీఎస్ మిస్స ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మక్బుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి,గ్రామపంచాయతీలో నమోదు చేయాలి

పట్టాల కోసం పేదలందరూ పోరాటం చేయాలి

పేదలంతా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి....

సుందరయ్య నగర్ వార్షికోత్సవ సభలో సూడి కృష్ణారెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ప్రభుత్వ భూమిలో గుడిసెలు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,పేదలు ఇండ్ల స్థలాల పట్టాల కోసం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పసర గ్రామంలోని సుంద రయ్య నగర్ లో మూడవ వార్షికోత్సవ సభ కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ సుందరయ్య నగర్ లో మూడవ వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. పేదలందరూ పట్టాలు సాధించేంతవరకు పోరాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి విస్మరించారని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం మూడవ సంవత్సరం సందర్భంగా కేక్ కట్



చేసి సుందరయ్య నగర్ వాసులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి గ్రామపంచాయతీ ముందు ఆందోళన చేశారు. కాలనీలో ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరి ఇంటిని గ్రామపంచాయతీలో నమోదు చేసి ఇంటి నెంబర్ ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పొదిల్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మండల కమిటీ నాయకులు అంబాల మురళి, ఉపేంద్ర చారి, సూర్యనారాయణ, సప్పిడి ఆదిరెడ్డి జిట్టబోయిన రమేష్, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కారం రజిత, గ్రామ కమిటీ నాయకులు వల్లపు రాజు, మచ్చ సువర్ణ ,సంకినేని రాజేశ్వరి, గండు రాంబాబు, సామ సమ్మక్క, శ్రీరామోజు సువర్ణ ,ఆంజనేయులు, సులోచన, శారద, ఎండి సిరాజ్, ఇలియాస్,పాల్గొన్నారు. ..

# ఏటూరునాగారం వార్త

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు..



**వాజేడు ప్రభాతవార్త** ప్రభుత్వ నిషేధిత గుడుంబాను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని సోమవారం వాజేడు పోలీసులు పట్టుకున్నారు. వెంకటాపురం సిఐ బండారు కుమార్ నేతృత్వంలోని పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ వాహనంపై అనుమానాస్పదంగాసంచులను తీసుకెళుతున్న వ్యక్తిని విచారించగా అతని వద్ద 120 లీటర్ల ప్రభుత్వం నిషేధించిన గుడుంబా దొరికింది. సదరు వ్యక్తి చత్తీస్గడ్ రాష్ట్రం పర్ల గూడానికి చెందిన దుర్గం ప్రవీణ్ గా గుర్తించి ద్విచక్ర వాహనం నంబర్ దిబి 18 శి 1755 తో పాటు 120 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై లతీఫ్, హెడ్ కానిస్టేబుల్ లు హరిప్రసాద్, తిరుపతి కానిస్టేబుల్ లు నాగార్జున, చంద్ర శేఖర్,, వెంకటేశ్వర్లు, హోమ్ గార్డు లు గోవింద్, నర్సయ్య లు ఉన్నారు

# అభివృద్ధే లక్ష్యంగా....
# స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

ప్రతి గ్రామాన్ని దత్త తీసుకోవాలి

ఎల్బీనగర్ గ్రామంలో ఓపెన్ బోర్ వెల్ ప్రారంభించిన మంత్రి.

నిర్మాన్, సింక్రోని, ఓపెన్ టెక్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేసిన మంత్రి సీతక్క


గోవిందరావుపేట ప్రభాతవార్త




అభివృద్ధి లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని, ములుగు జిల్లాలో ప్రతి గ్రామాన్ని దత్తత తీసుకోవాలని, గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మంత్రి సీతక్క గోవిందరావుపేట ప్రభుత్వ కళాశాలలో అన్నారు. మండల కేంద్రం లోని సోమవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సింక్రొని, ఓపెన్ టెక్స్ సంస్థల సహాయ, సహకారాలతో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి విద్యార్థులకు 130 సైకిళ్ళు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎల్బీనగర్ గ్రామంలో బోర్ వెల్ ప్రారంభించి సీతక్క మాట్లాడుతూ,సింక్రోని, ఓపెన్ టెక్స్ సంస్థలను సహాయ సహకారాలను అలాగే నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ సేవలను కొనియాడారు. అలాగే ములుగు జిల్లా మారుమూల వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతం అని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి గత కొన్ని నెలల నుండి స్వచ్ఛంద సంస్థలను పిలవడం జరిగిందని, అందులో భాగంగా గత రెండు నెలల క్రితం వచ్చి మన ములుగు నియోజకవర్గంలో ఆరు గ్రామాలను దత్తత తీసుకుని, గ్రామాల్లో వెనుకబడిన ప్రజల సమస్యలను అవగాహన చేసుకుంటూ ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు, బస్ సౌకర్యం లేని పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేయడానికి ఎనలేని కృషి చేసిన నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ యొక్క సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. అలాగే ములుగు జిల్లాలో కనీస బస్ సౌకర్యం లేని గ్రామాలు, ఆర్థికంగా, నాగరికతకు దూరంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలను పెద్ద వ్యాపార వేత్తలు, సినీ ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు అందరూ కూడా దత్తత తీసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ములుగు జిల్లాలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతుందని గ్రహించిన ప్రతి నెలకోసారి హైదరాబాద్ నందు గల ప్రైవేట్ కంపెనీలతో ఏజెన్సీ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, అలాగే సరైన అవగాహన లేక వైద్యం అందుబాటులో లేని గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికీ అయిన అభివృద్ధి చెందిన ప్రముఖులు అందరూ ములుగు నియోజకవర్గంలోని వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇరుసవడ్ల వెంకన్న, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు పన్నాల ఎల్లారెడ్డి, లక్నవరం మత్స్య శాఖ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న, నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మయూర్, ప్రియ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన రవి, మిరియాల యాదగిరి రెడ్డి, దేపక కృష్ణ, గాజుల కిరణ్, శ్రీను, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

పసర ఎస్,ఐ. అచ్చు కమలాకర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గుత్తి కోయ గిరిజనులకు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు సోమవారం నాడు స్థానిక ఎస్సై ఏ. కమలాకర్ నూతన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, సంఘ వ్యతిరేక శక్తులకు సహకరించి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. గూడెం లోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వారికి తగిన పారితోషకం అందిస్తామని పస్రా ఎస్సై ఏ. కమలాకర్ తెలిపారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు
# దళారులను నమ్మి మోసపోకండి..

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్

**వాజేడు ప్రభాతవార్త** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తుందని దళారులను నమ్మి ఇళ్ల కోసం డబ్బులు ఇవ్వద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్లు దళారులు ఎవరైనా ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు ఇవ్వమని అడిగితే మోసపోయి డబ్బులు ఇవ్వద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని ప్రభుత్వ నిబంధన మేరకు ఇల్లు మంజూరు చేపడతాయి. అంతేకానీ ఎవరైనా డబ్బులు తీసుకుని ఇల్లు మంజూరు చేపిస్తామంటే తమ దృష్టికి తీసుకొని రావాలనిఆయన అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఎవరు పనిచేసిన క్షమించేది లేదని పార్టీ తరపున తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, జిల్లా బీసీ సెల్ నాయకులు దుర్గారావు,కాకర్లపూడి కళ్యాణ్, ఎల్లయ్య, చిక్కుడు వెంకటేశ్వర్లు, ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.



## అందుబాటులోకి బ్లాక్ బెర్రీ,,!!


పర్యాటకులను కనువిందు చేస్తున్న అందాల దీవి

ప్రత్యేకదృష్టిపెట్టిన ములుగు కలెక్టర్ దీవాకర్ టిఎస్

ఆహ్లాదమే కాకుండా రెండు క్రీడలు ఆడొచ్చు

క్రీడలను ప్రారంభించిన మంత్రి సీతక్క

**తాడ్వాయి ప్రభాతవార్త ( 20జనవరి)** పర్యాటకులను కనువిందు చేసెందుకు ప్రభుత్వం పర్యాటకశాఖ ద్వార ఏర్పాటుచేసిన ఈబ్లాక్ బెరీ అన్ని హంగులతొ అందు బాటులోకి వచ్చింది. తాడ్వాయి నుంచి7 కిలోమీటర్లదూరంలొ ఉన్నది.



పర్యాటకులకు కాలసిన ఏర్పాట్లు ఉన్నాయి. రెండురెస్టారెంట్లు ఇందులో పర్యాటకులకు కావలసినవి లభించును. జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ ప్రత్యేక దృష్టిపెట్టారు. అటవీశాఖ వైల్డ్ లేఫ్ ఆద్వర్యంలొ పనులు పూర్తిచేశారు .గతనెలలో మంత్రిసీతక్క, ఎంపి బలరాం నాయక్, కలెక్టర్ డి పి ఆర్ ఓ అటవీశాఖ ఉన్నతాదికారులు సందర్సించారు. షటిల్, మరొక క్రీడను కూడఆడారు. పర్యాటకులకు క్రీడాప్రాంగణం కూడఉంది. మంచి ఆహ్లాద కరమైన వాతావరణం ఉంది.

## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.

### విద్యార్థినులతో కలసి భోజనం చేసిన హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.

*శాయంపేట, జనవరి 20, ప్రభాతవార్త :*

శాయంపేట మండలంలోని గోవిందాపూర్ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ గురుకులాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో గురుకులంలో పలు రికార్డులు, స్టోర్ రూం, వంట సామగ్రి పరిశీలించారు. కలెక్టర్ తనిఖీ సమయంలో విద్యార్థినులు భోజనం చేస్తున్నారు. తరగతి గదిని డైనింగ్ హాలుగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కలెక్టర్ విద్యార్థినుల మధ్య కిందనే కూర్చుని భోజనం చేశారు. తింటున్న క్రమంలో విద్యార్థినులతో మమేకమై సమస్యలు



ఉన్నాయా, భోజనం నూతన మెను ప్రకారం పెడుతున్నారా, ఎలా చదువుతున్నారు, మీ లక్ష్యాలేమిటి తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు ఉత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల నూతన సంవత్సరం సందర్భంగా సందర్శకులు కలెక్టర్కు పుష్పగుచ్చాలకు బదులుగా తెచ్చిన నోట్బుక్స్ను విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ తనిఖీలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, స్థానిక తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ,ఎంపీడీవో ఫణి చంద్ర, ఆర్ ఐ రమేష్ ఖన్నా ,ఎస్సై జక్కుల పరమేష్ ఉన్నారు.







## పదో తరగతి వార్షిక ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమంగా రాణించేలా తీర్చిదిద్దాలి..

### జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..

*ప్రభాతవార్తా సుబేదారి:*

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేజీబీవీ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట సామగ్రిని భద్రపరిచిన స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కేజీబీవీలో వసతి సదుపాయాలతో పాటు చదువుల గురించి కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. కేజీబీవీ విద్యార్థినులకు నోట్ బుక్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను ప్రత్యేక తరగతులను కొనసాగించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తహసీల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులు, శాయంపేట కేజీబీవీ స్పెషలాఫీసర్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## అర్హులైన అభ్యర్థులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలి.

### బిఎస్ఎస్ ,దళిత సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లకు వినతి.

*శాయంపేట జనవరి 20 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఆహార భద్రత కార్డులను అర్హులైన అభ్యర్థులకు



ఇవ్వాలని బహుజన సంక్షేమ సంఘం,దళిత సంఘం నాయకులు మొగ్గం సుమన్, మారపెల్లి సుధాకర్ సోమవారం జిల్లా కలెక్టర్ ను కోరారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేద ప్రజలకు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మారపెల్లి విజయ్ ఉన్నారు.

## ఎక్స్ గ్రేషియా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు

*హసన్ పర్తి, జనవరి 20, ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం బృందావన్ కాలనీ కి చెందిన పాలకుర్తి భాగ్యలక్ష్మి ఇంటి పైన బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్లు తగిలి, గత సంవత్సరం



మార్చిలో మృతి చెందిన విషయం తెలిసిందే. అందుకుగాను సోమవారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ తరుపున పాలకుర్తి భాగ్యలక్ష్మి భర్త మల్లయ్య గారికి ఎక్స్‌గ్రేషియా 5 లక్షల రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని, వారికి కలిగే కష్టాల్లో ముందు వరుసలో ఉండే ఆదుకుంటుందని మరోసారి నిరూపితమైందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.డి కే.రాజు, లైన్ ఇన్స్పెక్టర్ మొగిలయ్య, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25లోపు కుట్టుమిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

*జనగామ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :*

ఈనెల 25వ తేదీ వరకు కుట్టు మిషన్ల మంజూరు దరఖాస్తు గడువును పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద లబ్ధిదారులకు అందించే కుట్టు మిషన్‌ల కొరకు చేసుకునే దరఖాస్తు గడవును పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రవీందర్ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన మహిళలు తమ దరఖాస్తులను టీజీఏబీఎంఎం వెబ్ పోర్టల్ ద్వారా ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల లోగా సమర్పించాలన్నారు.

# ఈ ఆసుపత్రి వారంలో మూడు రోజులే!!

## హోమియో క్లినిక్ నిర్వహణపై నిర్లక్ష్యం

### పని చేసేది రోజుల వారీగా ఒకే ఒక్కరు

*గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త*

ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో గూడూరులో నిర్వహిస్తున్న హోమియో ఆసుపత్రి అధికారుల నిరాదరణకు గురవుతున్నది. స్థానిక సిహెచ్‌సి ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్మించిన భవన సముదాయంలో నిర్వహిస్తున్న ఈ ఆసుపత్రి నిర్వహణకు యేడాది కాలంగా గ్రహణం పట్టింది. గతంలో ఇక్కడ పని చేసిన వైద్యాధికారితో పాటు ఇతర సిబ్బంది బదిలీలు, పదవీ విరమణల నేపథ్యంలో ఆసుపత్రిని విడిచి వెళ్లిపోగా ఆ తర్వాత మళ్లీ అధికారులు ఇక్కడ శాశ్వత సిబ్బంది ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదు. గతంలో ఈ ఆసుత్రి వైద్యాధికారిణిగా విధులు నిర్వహించిన రజితతో పాటు సిబ్బంది కూడా క్రమం తప్పకుండా ఆసుపత్రికి రావడం వల్ల ఓపి కూడా కొనసాగింది. రెగ్యులర్‌గా హోమియో మందులు వాడినవారు కూడా ఇక్కడ ఉన్నారు. ఆసుపత్రిలో రోగులను చూడడమే కాకుండా పలు గ్రామాల్లో కూడా వైద్య శిబిరాలు నిర్వహించి హోమియో వైద్యం పట్ల అవగాహన కలిగించారు. కోవిడ్ సమయంలో కూడా ఈ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందించారు. వైద్యాధికారిణి రజిత, ఎంఎన్‌ఓ సంజీవరావులు యేడాది క్రితం వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లిపోగా అప్పటి నుండి ఇక్కడ ఈ పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. వీరి స్థానంలో వేరే వారిని నియమించి ఆసుపత్రి సక్రమ నిర్వహణ దిశగా సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంతో హోమియో వైద్య సేవలు నిలిచిపోయాయి. కొంతకాలం వేసిన తాళాలు కూడా తీయలేదు. కాగా ఇటీవల ఒక ఫార్మసిస్టును మాత్రం డిప్యుటేషన్‌పై వారానికి మూడు రోజులు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుతున్నారు. కొత్తగూడ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఫార్మసిస్టు పద్మ ప్రతి వారం గురు, శుక్ర, శనివారాల్లో ఆసుపత్రి తాళాలు తీసి అందుబాటులో ఉంటున్నప్పటికీ ఓపి మాత్రం నడవడం లేదని తెలుస్తున్నది. ఆసుపత్రి తెరిచి ఉండే రోజుల వివరాలను కూడా ఆసుపత్రి వద్ద రాసి పెట్టారు. ఆయుష్ విభాగంలో హోమియో, ఆయుర్వేద వైద్య సేవలను క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లేందుకు ఒక పక్క ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తుండగా అన్ని హంగులు ఉండి కూడా గూడూరులోని హోమియో ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది లేక వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొని ఉండడం పట్ల మండల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడ హోమియో వైద్యుడిని, అవసరమైన సిబ్బందిని నియమించి ఆసుపత్రి సక్రమ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరుతన్నారు.



# ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దంపతుల అరెస్ట్

**వివరాలు వెల్లడించిన హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి**

*వరంగల్ క్రైమ్, ప్రభాతవా ర్త*

ఆర్టీసీ బస్ ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు పాల్పడతున్న భార్య భర్తలను హనుమకొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 8లక్షల 50వేల రూపాయల విలువల గల 100 గ్రాముల 5మిల్లీ గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన దంపతులు ములుగు జిల్లా తాడ్వాయి మండలం, కాటారం గ్రామం, ప్రస్తుతం హనుమకొండ కుమార్ పల్లి నివాసం వుంటున్న చెల్ల స్వప్న (27), మద్దూరి సత్యనారయణ (38) లుగా గుర్తించడం జరిగింది.

ఈ అరెస్టుకు సంబంధించి సోమవారం హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఆర్టీసీ బస్సుల్లో దొంగతనం చేస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేసిన దంపతుల్లో భర్త అయిన సత్యనారయణ కుల వృత్తి చేసుకుని జీవిస్తుండగా, భార్య స్వప్నా దివ్యాంగురాలు కావడంతో ఇంటి వద్దె వుండేదని సత్యనారయణకు వచ్చే అదాయం జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలకున్నారని ఇందు కోసం ఈ కీలాడీ దంపతులు ఆర్టీసీ బస్సు లో ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడేందుకు సిద్దపడ్డారని ఇందులో భాగంగా నిందితులు మొదటగా గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చ్ నెల మరియు డిసెంబర్ నెలలలో హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మహిళ, వృద్దురాలి మెడలోని బంగారు పూస్తేల త్రదులను నిందితురాలు స్వప్న చోరీ చేసి తన భర్తకు అందజేసిందని ఈ దంపతులు గత నెల డిసెంబర్ నెలలో మారో మారు హనుమకొండ బస్టాండ్‌లో ఒకే రోజు బస్సు ఎక్కే క్రమంలో ఇద్దరు మహిళలల మెడల్లో మరియు సైడు బ్యాగులో బంగారు అభరణాలను చోరీ చేసారని చోరీ చేసిన సోత్తును నిందితులు తాము నివాసం వుంటున్న ఇంటిలోనే భద్రపర్చేవారని తెలిపారు.

ఈ చోరీలపై అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా సూచనల మేరకు హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో టెక్నాలజీని వినియోగించుకోని బస్టాండ్లలో చోరికి పాల్పడుతున్న కీలాడీ దంపతులను గుర్తించారు. ఇందులో భాగంగా చోరీ చేసిన చోరీ సోత్తును విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిందితులు ఈ రోజు హనుమకొండ ట్రెలర్స్ స్ట్రీట్‌లో నడిచి వెళ్ళుతున్న సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనమానంగా అపి తనికి చేయగా వారి వద్ద బంగారు నగలు గుర్తించిన పోలీసులు కీలాడీ దంపతులను అదుపులోకి తీసుకోని విచారించగా వీరు పాల్పడిన చోరీలను అంగీకరించారు.

నిందితుల ను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, అడ్మిన్ యస్. ఐ అశోక్ కుమార్, క్రైమ్ ఎస్.ఐ కిషోర్, ఎ.ఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు నారాయణ, రాహుఫ్, కానిస్టేబుళ్ళు మహేష్, అశోక్, వీరన్న భాస్కర్ లను ఏసీపీ అభినందించారు.




# ప్రమాదాల నివారణకు వాహనదారులు హెల్మెట్ ధరించాలి

**వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, ఎంవిఐ జయపాల్ రెడ్డి**

**జండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయపాల్ రెడ్డి లు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వరంగల్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ ప్లే కార్డులు, కరపత్రాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతథిగా హాజరైన వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ నగరంలోని ఆర్టీవో ఆఫీస్ జంక్షన్ నుండి శివనగర్ ఇసుక అడ్డా వరకు కుమారు 200 ద్విచక్ర వాహనాలతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని అన్నారు. ఎక్కువ ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలను నడపడం వలన జరుగుతున్నాయని తెలిపారు. ఈ ర్యాలీలో ఎంటిఓ కృష్ణ, ఆర్ఐ రాజ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ, నాలుగవ బెటాలియన్ కానిస్టే కానిస్టేబుల్లు, ట్రాఫిక్ సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.




# మహిళా కార్పొరేటర్ల క్రీడా పోటీలను ప్రారంభించిన మేయర్ కమిషనర్.

**బల్దియా ఇండోర్ స్టేడియం లో మహిళా కార్పొరేటర్ల కు క్రీడా పోటీలు...**

**ఉత్సాహం గా పాల్గొన్న మేయర్ కమిషనర్ కార్పొరేటర్లు....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవా ర్త*

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా కు చెందిన మహిళా కార్పొరేటర్ లకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లు సోమవారం ఇండోర్ స్టేడియం లో సంయుక్తం గా ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడా పాలసీ రూపొందించడానికి చర్యలు చేపడుతున్నారని ఇటీవల రాష్ట్ర వ్యాప్తం గా సి ఏం కప్ పేరుతో గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారని ప్రతి సం.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా తరపున మహిళా కార్పొరేటర్లకు బ్యాడ్మింటన్ చేస్ క్యారమ్స్ టగ్ ఆఫ్ వార్ కబడ్డీ మ్యూజికల్ చైర్ తదితర క్రీడాంశాలలో పోటీల తో పాటు పురుష కార్పొరేటర్ లకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని అంతే కాకుండా బల్దియా కు చెందిన మహిళా ఉద్యోగులు సిబ్బంది తో పాటు మీడియా ప్రతినిధులు కాంట్రాక్టర్లు లకు కూడా క్రికెట్ పోటీల్లో పాల్గొనేలా పోటీలు నిర్వహిస్తున్నామని జీ డబ్ల్యూ ఏం సి తరపున అందరినీ కలుపుకొని క్రీడా పోటీల్లో భాగస్వాములను చేస్తూ ఒక ఫ్యామిలీ గా క్రీడా స్ఫూర్తినీ చాటేలా పోటీలు నిర్వహిస్తున్నామని మేయర్ అన్నారు. ఈ సందర్భం గా మహిళా కార్పొరేటర్ లు కమిషనర్ మేయర్ లు బ్యాడ్మింటన్ మ్యూజికల్ చైర్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్రీడల తో పాటు రెండు జట్లుగా ఏర్పడిన మహిళా కార్పొరేటర్లు టగ్ ఆఫ్ వార్ కబడ్డీ పోటీలలో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అరుణ కుమారి జన్ను శిభారాణి పల్లం పద్మ గుండు చందన గుజ్జుల వసంత రాధికా రెడ్డి శిరీష రమా తేజస్వి విజయ శ్రీ రజాలి జక్కుల రజిత దివ్యరాణి జలగం అనిత మనసా రాంప్రసాద్ ఇమ్మడి లోహిత తో పాటు డి ఎఫ్ ఓ శంకర్ లింగం, టి పి ఓలు రజత, రోజారెడ్డి, సుమన, తదితరులు పాల్గొన్నారు.






# ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

*జనవరి 20, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై జరుగు తున్న సర్వేను పకడ్బందీ గా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు. రాయపర్తి మండలం గన్నారం, వర్ధన్నపేట మండలం రామోజీ తండాలో జరుగుతున్న సర్వే



తీరును జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం పరిశీలించారు. సర్వేలో ఎదురవుతున్న సమస్యలను సర్వే టీం లతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్య మల్లు అనే రైతు కలెక్టర్ తో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ తండాలో అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని, రోడ్డు కూడా అవసరం ఉందని, వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ.. గ్రామసభల్లో సమస్యలపై వినతులు స్వీకరిస్తారని, ఏ సమస్యలున్నా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై నిర్వహిస్తున్న సర్వనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేలా చూడాలని సర్వే టీంను ఆదేశించడమైనది. ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పి సీఈఓ రాంరెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్,రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్,ప్రత్యేక అధికారి ఫిషరీస్ నాగమణి, సర్వే టీం సభ్యులు ఉన్నారు.

# వినతులు త్వరితంగా పరిష్కరించండి

**జీడబ్ల్యూఎంసి కమీషనర్ డా. అశ్విని తానాజీ**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

ప్రజావాణి (గ్రీవెన్స్) వినతులు త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.1.ఇంజనీరింగ్....23 2.హెల్త్ సానిటేషన్.........07 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...11 4.టౌన్ ప్లానింగ్....30 5.మంచినీటి సరఫరా.......... 02 6.జనరల్ .......... 04 మొత్తం 72 , వినతులు వచ్చాయి.. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి, సిహెచ్ ఓ రమేష్ బయలజిస్ట్ మాధవ రెడ్డి ఇన్చార్జి సి పి రవీంద్ర డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు .



# పకడ్బందీగా గ్రామ వార్డుసభలను నిర్వహించాలి

**- సభల్లో కొత్త దరఖాస్తుల స్వీకరణ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, మండలస్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లు, అన్నిమండల, వార్డుస్థాయి క్లస్టర్ అధికారులతో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామ/వార్డు సభల నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుంచి 24వతేదీ వరకు నిర్వహించే గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు నీడ, టెంట్‌లు, కుర్చీలు, తాగునీరు వంటి తదితర మౌళిక వసతులను కల్పించాలన్నారు. గ్రామ/వార్డు స్థాయిలో ఎటువంటి సమస్యలకు తావివ్వకుండా సమయానుగుణంగా జరిగేలా చూడాలని, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ/వార్డు సభల బృందంలో ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, ఆర్ఐ, ఫీల్డ్ అసిస్టెంట్, క్లస్టర్ అధికారి ఉంటారన్నారు. గ్రామ/వార్డు సభలకు హాజరయ్యే ప్రజల నుంచి సంతకాలను సేకరించాలని, అలాగే హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని, ఆ హెల్ప్‌డెస్క్‌ల ద్వారా కొత్త దరఖాస్తులను, సర్వేపరిశీలన అభ్యంతరాలను స్వీకరించాలని వెల్లడించారు. రైతుభరోసా సర్వే అర్హుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల జాబితా, మీసేవా దరఖాస్తుల జాబితా, సర్వేపరిశీలనలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్నవారి జాబితా, ఇంటి స్థలంలేని వారి రెండు జాబితాలను ఈ సభలలో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, ఏ ఒక్క జాబితాలో కూడా తప్పిదాలకు గురికావొదన్నారు. ఈ లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని, ఎవరూకూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈసభలపట్ల విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపటాలని, ఈ పథకాలను ఎంతో జాగ్రత్తగా ప్రాధాన్యతతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా హెల్ప్‌డెస్క్‌ల వద్ద కొత్త దరఖాస్తులు, సర్వే పరిశీలన అభ్యంతరాల రిజిస్టర్‌లను తప్పనిసరిగా సరైన విధంగా నిర్వహించాలని, ఆ రిజిస్టర్‌లలో ప్రతిదీ నమోదు చేయాలని, వాటిని ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు. ఈసభల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, సమర్థవంతంగా పనిచేయాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, ప్రతి గ్రామ/వార్డు సభల్లో పటిష్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీషా, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్ అధికారులు, పాల్గొన్నారు.



# జాతీయభావం ఉట్టిపడేలా గణతంత్ర వేడుకలు నిర్వహించాలి

**- అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జాతీయభావం ఉట్టిపడేలా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధితశాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న జరుపుకొనే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయభావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్నిఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిందిగా సూచించారు. గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా ధర్మకంచ మినీస్టేడియం, కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పిచ్చి మొక్కలను తొలగించాలని, వివిధ శాఖల తరపున స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పురప్రముఖులకు, అతిథులకు గణతంత్ర దినోత్సవ ఆహ్వానపత్రాలను అందజేయాలని, జిల్లావ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించే కార్యక్రమాలను ఏఓ పర్యవేక్షించాలన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా కలిసి తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా విద్యుత్‌శాఖ అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు. ఫైర్ ఇంజన్‌లను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి సదుపాయాలను కల్పించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్‌ను ఉపయోగించరాదని, స్టేజ్ అలంకరణ, పూలమొక్కల ఏర్పాటు, తివాచీలను, బ్యారికేడ్‌లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా చేపట్టిన ఉత్తమ ఐదు మండలాలను ఎంపిక చేయాలని, అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో మూడుబృందాల వారీగా ఉత్తమ మండలాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో మన్సూర్, సిపిఓ పాపయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకురాలు కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానవన, హార్టికల్చర్ అధికారి శ్రీధర్‌రావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్ హుస్సేన్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**- తప్పులకు అవకాశం లేకుండా పూర్తిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియలో తప్పులకు అవకాశం లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జనగామ పట్టణంలోని 19వ వార్డులో చివరిరోజు కొనసాగుతున్న కొత్త ఆహారభద్రత కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ రిజ్వాన్‌బాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? వృత్తి పరంగా ఏం చేస్తారు? మీసేవాలో ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారు? ఏమైనా వ్యవసాయ భూములు ఉన్నాయా? సాగు చేస్తున్నారా? వంటి తదితర వివరాలపై ఆరాతీశారు. అలాగే ఈపథకాల సర్వేప్రక్రియలో తప్పులకు అవకాశం ఇవ్వకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని, సభలకు అనువైన స్థలాన్ని గుర్తించి, బ్యానర్‌లు, మౌలిక సదుపాయాల వంటి తగిన ఏర్పాట్లు చేయాలని, అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదే విధంగా ఈ నెల21 నుంచి24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రదర్శించే లబ్ధిదారుల ముసాయిదా జాబితాపై ప్రజలతో మమేకమై చర్చించి, వారి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. ఈపరిశీలనలో కలెక్టర్‌వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# మున్సిపాలిటీ సమగ్ర మాస్టర్‌ప్లాన్‌కోసం డ్రోన్ సర్వే

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :*

జనగామకు కొత్త మాస్టర్‌ప్లాన్ రూపొందించనుండగా, ఇందుకు సంబంధించిన డ్రోన్ ఏరియల్ సర్వే కార్యక్రమాన్ని సోమవారం జిల్లాకేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో ఏర్పాటు చేశారు. ఈ




కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0పథకంలో భాగంగా నూతన మాస్టర్‌ప్లాన్‌ల తయారీ కోసం జనగామ మున్సిపాలిటీని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలనకోసం డ్రోన్ ఏరియల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పట్టణానికి సంబంధించిన సమగ్ర మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించేందుకు గాను డ్రోన్‌కెమెరాలతో పాటు అధునాతన సాంకేతికతతో వివిధ విభాగాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుందని, స్పష్టమైన దృశ్యమాధ్యమ డాక్యుమెంటేషన్‌తో బేస్‌మ్యాప్‌లను రూపొందించవచ్చని, ఈ ఖచ్చితమైన మ్యాపింగ్‌తో భవనాలు, రోడ్లు, నీటివనరులు, ఉద్యానవనాలు, మురుగు కాలువల వ్యవస్థలను కనుగొనడంలో, సమగ్రప్రణాళిక ద్వారా నిర్వహణ, అభివృద్ధిని సులభతరం చేస్తుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ జమున, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీస్కాంద మహాపురాణ ప్రవచనములు

*జనగామ కల్చరల్, జనవరి 20 ప్రభాతవార్త :*

శ్రీ సంతోషిమాత ఆంజనేయస్వామి దేవాలయములో అష్టాదశ పురాణములలో 18వ పురాణం శ్రీ స్కాంద మహాపురాణ ప్రవచనములు సోమవారం నుండి మొదలుకొని ఈనెల 26వ తేదీవరకు జరుగుతాయి. కాగా, సోమవారం రోజు నిర్వహించిన కథా ప్రవచనములో మానవ జన్మఎత్తిన మనము ఎటువంటి ధర్మాలను ఆచరిస్తే మోక్షాన్ని ప్రసాదిస్తాయి,



గణపతికి ఇష్టమైన చతుర్థి తిథిరోజున ఎటువంటి నియమాలు పాటించాలి, దేవాలయములో మనం ఆచరించే సూక్ష్మమైన నియమాలు పాటించడం ద్వారా మనం పొందే ఫలితాలు మొదలగు అనేక విషయాలు బ్రహ్మ శ్రీ పురాణం మహేశ్వర తెలియచేశారు.

# సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయండి

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లబ్ధికోసం కోసమే ఆర్భాటంగా ప్రచారం చేసిన సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై వార్డు, గ్రామ సభలలో ప్రభుత్వాన్ని నిలదీయాలని, మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రజల అభిప్రాయంతో జరుగలేదన్నారు. ఏకపక్షంగా గెజిట్ విడుదల చేసి బలవంతంగా గ్రామాలను విలీనం చేశారు. విలీన గ్రామాల అభివృద్ధి, సమక్షేమంపై ప్రజలతో ప్రభుత్వం చర్చించలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపులుగా విపోయి ప్రజలను ముఖ్యంగా సామాన్యులను వేదిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నది వారే కాపాడుతామంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నది వారే, 400 రోజులు గడిచిన నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు రాలేదు. నిరుపేదలకు అసలైన అర్హులకే పథకాలు అందించాలి. కాంగ్రెస్ పార్టీ కోటాలు వాటాలు ఉంటే గ్రామ సభలలో నిలదీయండి. గత ప్రభుత్వంలో మంజూరైన గృహలక్ష్మి ఇండ్లను కోర్టు అర్హులుగా తెల్చినట్లయితే వారికి కూడా ప్రభుత్వం అందించాలన్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో మనం తెచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నవి రేపు ఆ పనులే మనల్ని గెలిపిస్తాయన్నారు. గెలిచిన ఎమ్మెల్యే ఒక రోజు కూడా ముఖ్యమంత్రి వద్ద నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి గురించి కానీ మున్సిపాలిటీ అభివృద్ధి గురించి కానీ మాట్లాడలేదన్నారు. సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం నిధులను రద్దు చేసి పనులను మారుస్తున్నారు. సంవత్సర కాలం గడిచింది. మీ పనితీరు ఏంటో తెలిసిపోయింది. కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి కార్యకర్తలే ఈ రోజు మిమ్మల్ని తిట్టుకుంటున్నారు. నర్సంపేట మీద మీకు ఉన్న ఆలోచన విధానాలను చూసి నిరుపేద ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా ఏడు కోట్లు పెట్టి ఏసీ ఫంక్షన్ హాల్ కడితే దాని ముఖం కూడా చూడలేదన్నారు. దాని మీద ఎప్పుడు సమీక్ష కూడా నిర్వహించలేదు అని చెప్పడం సిగ్గుచేటన్నారు. నేను శాసన సభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధి మీద దూర దృష్టి పెట్టి ఒక గొప్ప విజన్‌తో పనిచేశానన్నారు. ఏ పార్టీ వారైనా క్యాంప్ ఆఫీస్ మెట్లు ఎక్కిన... పార్టీలు అనే భేదం లేకుండా వారికి నాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించేవాడినన్నారు. మీరు గ్రామ ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా 9 గ్రామాలు విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేయడం ద్వారా ఈ రోజు గ్రామ ప్రజలు ఉపాధి హామీ పథకాలు కోల్పోతారు. తద్వారా వ్యవసాయరంగం, కూలీ పనులు చేసుకునేవారు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపిపి, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యూత్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు వార్డు అధ్యక్షులు, మహిళా కమిటీ బాధ్యులు, పట్టణ కమిటీ బాధ్యులు, విలీన గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

# కుమారుడి జ్ఞాపకార్ధంగా తల్లిదండ్రుల దాతృత్వం

*చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కసరబోయిన కట్టయ్య రమాదేవి దంపతులు వారి కుమారుడు కసరబోయిన నాగరాజు జ్ఞాపకార్థం రూ.1,15,000 కళావేదికను నిర్మించి పాఠశాలకు అందించారు. అంతేగాక 150మంది విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం తేజావత్ జయ వారిని ప్రశంసించారు. యువత రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా వాహనాలు నడుపాలని వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా భావంతో తల్లిదండ్రుల వేదిక నిర్మించడం అందరికి ఆదర్శనీయమని ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషమియా, పరికి మధూకర్, ఉపాధ్యక్షుడు పోగుల అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పులి దేవేందర్, కసరబోయిన నాగరాజు, కుటుంబ సభ్యులు అఖిల, లచ్చుమ్మ, రమ, బంధుమిత్రులు, గ్రామస్తులు, యువజన సంఘాల బాధ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అసోసియేషన్

## రాష్ట్ర అకాడమిక్ సెక్రటరిగా డా.మల్లం నవీన్

*నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త*

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖైరతాబాద్ హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ అసోసియేషన్ ఎన్నికలలో నర్సంపేట అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్, రాష్ట్ర స్థాయి అకాడమిక్ సెక్రటరిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ సంఘ అధ్యక్షులుగా డా.సంగి రమేష్, జనరల్ సెక్రటరిగా డా.విజయ్‌కుమార్, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, నాన్‌టీచింట్ స్టాప్, విద్యార్థులను అభినందించారు.




# రాయిడి రవీందర్‌రెడ్డి కబ్జా చేసిన భూములను స్వాధీనం చేసుకోవాలి

## -ఆర్డీవోకు వినతిపత్రం పత్రం అందించిన మార్కెట్ డైరెక్టర్

*నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త*

బిఆర్‌ఎస్ పార్టీ నాయకుడు, రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి కబ్జా చేసిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని మార్కెట్ డెరెక్టర్ కొల్లూరి మధూకర్ సోమవారం స్థానిక ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం ఇచ్చారు. నెక్కొండ రోడ్డులో సర్వే నెంబర్ 702లో దళితుల భూమి 5గుంటలు ఆక్రమించుకొని ఆ స్థలంలో అక్రమంగా భవనాన్ని నిర్మించుకున్నాడని అదేవిధంగా 702 సర్వే నెంబర్ 20గుంటల ప్రభుత్వ భూమి, వ్యవసాయ మార్కెట్ వెనుక 5 ఎకరాల మిట్ట కాలువ భూమిని ఆక్రమించుకున్నాని ఇట్టి స్థలాలను స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని మధూకర్ కోరారు.



# మృతురాలి కుటుంబానికి పరామర్శ

*చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త*

మృతురాలి కుటుంబాన్ని బిఆర్‌ఎస్ మండల యువనాయకుడు కృష్ణచైతన్య సోమవారం పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామ రాజీవ్‌నగర్ కాలనీలో పారిశుద్ధ్య కార్మికుడు సాదు శ్రీను తల్లి సాదు సమ్మక్క అనారోగ్యంతో మృతిచెందింది. విషం తెలుసుకున్న కృష్ణచైతన్య కాలనికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట నర్సింగరావు తదితరులు ఉన్నారు.

-కొనవాడలో ఆర్థిక సహాయం...

కాగా చెన్నారావుపేట గ్రామ కొనవాడలో కంది కృష్ణచైతన్యరెడ్డి, టీమ్ సభ్యులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన చిరుతం సంపత్, చిరుతం సాయిలు ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందారు. ఈ మేరకు బిఆర్‌ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి, 75 కిలోల బియ్యాన్ని అందించారు. అలాగే టీమ్ సభ్యులు రూ.10వేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కంది కృష్ణచైతన్యరెడ్డి, ఉప్పునూతుల రాజు, రాయరాకుల శ్రీకాంత్, అడుప యశ్వంత్, రామ్‌ప్రసాద్, అరుణ్, సిద్దార్థ, శ్రీకాంత్, వంశీ, రంజిత్, సాయి, కార్తిక్, సంతోష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలని కలిసిన ఎమ్మెల్యే

*నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుని వివిధ అంశాలపై నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు



# లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలి

## -డిప్యూటి డిఎంహెచ్‌వో డా.ప్రకాష్

*చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త*

వైద్య సిబ్బంది ప్రభుత్వ కార్యక్రమాలను సకాలంలో పూర్త చేయాలని డిప్యూటి డిఎంహెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ నిలువ ఉంచే రిఫ్రిజిరేటర్‌ను పరిశీలించి చంటి పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. ఫార్మసీలో ఎప్పటికప్పుడు ముందులు నిల్వలను చూసుకొని ఇండింట్ పెట్టి తెలప్పించాలని ఫార్మసిస్టును ఆదేశించారు. సిబ్బంది కూడా సమయపాలన పాటించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.సరోజ, సిహెచ్‌వో భద్రయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.



# హెడ్మాస్టర్ రాములుపై దాడిని ఖండించిన ఉపాధ్యాయులు

*చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త*

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని దాడికి పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఆంగోతు భద్రయ్య అన్నారు. సోమవారం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో హెడ్డాస్టర్ రాములుపై జరిగిన దాడికి నిరసనగా నల్ల బ్యాడీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, యూటిఎఫ్, టీపీటీఎఫ్, పీఆర్‌టియు డీబీఎస్, బీటీఎఫ్, హెడ్‌మాస్టర్ అసోసియేషన్, గురుకుల జేఏసీ పీడీఎస్‌యు, పీవైఎల్, బాలల హక్కుల సంఘం ఈ సంఘాలన్ని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

**ఆర్డీవో రవి.**

*చిట్యాల, జనవరి 20 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని భూపాలపల్లి ఆర్డీవో ఎన్ రవి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ఒడితల గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా సర్వే నిర్వహించాలని కోరారు. సర్వేను పకడ్బందీ గా నిర్వహించాలని తెలిపారు. ఆయన వెంట తాసిల్దార్ హేమ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ రాజు, ఏ ఈ ఓ రమణ కుమార్, పంచాయతీ కార్యదర్శి వినోద్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## కేటిపిపి ఆర్టిజన్ కార్మికులని వెంటనే కన్వర్షన్ చేయాలి

**కేటిపిపిలో టీవిపిసి జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు**

*గణపురం జనవరి 20 ప్రభాతవార్త*




మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులని వెంటనే కన్వర్షన్ చేయాలని కేటిపిపి ముందు టీవిపిసి జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈనెల 20వ నుండి 24 వరకు కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటిపిపిలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు వారికి ఉన్న విద్య అర్హతలను చూసి రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని వారు కోరారు. ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయడం వల్ల విద్యుత్ సంస్థ పై పెద్ద భారం ఏమీ పడదని వారు తెలిపారు. రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్మికులకు రాష్ట్ర జేఏసీ చైర్మన్ కే ఈశ్వరరావు, బిఎమ్ఎస్ కేటిపిపి రీజినల్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ జేఏసీ చైర్మన్ అల్లం ఓదెలు, కొకన్వీనర్ బానోతు నరసింహ, థామస్ రాజు, రమణాకర్, కె కుమారస్వామి, పురుషోత్తం హేమానాయక్, జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు

## టీబీజీకేఎస్ బ్రాంచ్ సెక్రెటరీగా కుమారస్వామి

*కోల్ బెల్ట్, జనవరి 20, ప్రభాతవార్త*



తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం లో ఆదివారం జరిగిన సమావేశం లో అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి గారి ఆదేశాల మేరకు బ్రాంచి ఉపాధ్యక్షులు శ్రీ బడితల సమ్మయ్య గత రెండు పర్యాయాలు కేటీకే 6వ గనిలో పిట్ సెక్రెటరీ గా పని చేసిన బాషనపల్లి కుమార్ (వెల్డర్ కేటీకే 6 )ను టీబిజికేఎస్ బ్రాంచి సెక్రెటరీ గా నియమించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నల్లబెల్లి సదానందం, కేంద్ర జాయింట్ సెక్రెటరీ రత్నం అవినాశ్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ. దేవరకొండ మధు అన్నిగనుల పిట్ సెక్రెటరీలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బ్రాంచి సెక్రెటరీ గా ఎన్నికైన బాషనపల్లి కుమార్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు బ్రాంచి సెక్రెటరీ గా నియమించిన మిర్యాలగూడ రాజిరెడ్డి, బడి తల సమ్మయ్య. కేంద్ర కమిటీ నాయకులు సదానందం , అవినాష్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కేటీకే ఆరవ గని పిట్ కమిటీ సభ్యులకు, కార్యకర్తలకు, కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ యూనియన్ బలోపేత్తానికి మరింత కృషి చేస్తానని వెల్లడించారు.

## నేటి నుండి ప్రజా పాలన గ్రామసభలు

**తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యామ్ సుందర్ వెల్లడి**

*మల్హర్ రావు, జనవరి 20, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం మండలంలో మంగళవారం నుండి 15 గ్రామపంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్ తెలిపారు. 21వ తేదీ మంగళవారం అన్సాన్ పల్లి, చిన్న తుండ్ల, దుబ్బపేట గ్రామాలలో ఈనెల 22 బుధవారం కొయ్యూరు, కొండం పేట, ఎడ్లపల్లి గ్రామాలలో 23 గురువారం మల్లారం, మల్లంపల్లి, నాచారం, ఇప్పలపల్లి గ్రామాలలో ఈనెల 24 శుక్రవారం తాడిచర్ల, పెద్దతుండ్ల, వల్లెం కుంట, రుద్రారం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో కీలకం కానున్న గ్రామసభలలో వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పక్షం రోజులైనా పత్త లేని 108 కలగానే అంబులెన్స్ సేవలు

*మల్హర్ రావు, జనవరి 20, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల మరియు ఇతర గ్రామాల ప్రజల అత్యవసర వైద్య సేవల నిమిత్తం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతన 108 వాహనాన్ని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వైద్యశాఖ ఉన్నత అధికారులు ఈనెల ఆరవ తేదీన మండలంలోని కొయ్యూరు గ్రామంలో వివిధ వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. కానీ ప్రారంభించి పక్షం రోజులు గడిచిన మండలానికి 108 అంబులెన్స్ వాహన మోక్షం మాత్రం లభించలేదు. జిల్లా కేంద్రానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల మండలం గా పేరున్న మల్హర్ రావు మండల ప్రజలకు ఇంకా ఎన్ని రోజుల ఎదురుచూపుల తర్వాత అత్యవసర అంబులెన్స్ సర్వీస్ ప్రారంభిస్తారో అధికారులకే తెలియాలి. ఆపద సమయంలో ఆదుకునే 108 అంబులెన్స్ సర్వీస్ కావాలని మండల నాయకులు, ప్రజలు మంత్రి శ్రీధర్ బాబును కోరగానే సానుకూలంగా స్పందించిన మంత్రి వాహనాన్ని కేటాయించి, ప్రారంభించారు. కానీ అంబులెన్స్ సర్వీస్ మాత్రం మండల ప్రజలకు అందుబాటులోకి రాలేదు దీంతో దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదు అన్న చందంగా అధికారుల తీరు మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రారంభించిన 108 వాహనాన్ని మండల ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

## సెల్ ఫోన్ అప్పగింత

*కాళేశ్వరం, జనవరి 20, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన సల్ల పసుమతి యొక్క సంసాంగ్ ఎం32 స్మార్ట్ ఫోన్ ను కాళేశ్వరం లో పోగొట్టుకోగ స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితరాలు ఫిర్యాదు చేసింది పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ను బ్లాక్ చేసి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఫోన్ ఉన్నట్లు గుర్తించి సోమవారం రోజున బాధితరాలకు కాళేశ్వరం ఎస్సై జి,తమాషా రెడ్డి సెల్ ఫోన్ అందజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

*టేకుమట్ల జనవరి 20 ప్రభాతవార్త*



టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ రూపొందించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ను వెలిశాల, రామకృష్ణాపూర్ , గర్మిళ్లపల్లి గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ.ప్రతి ఇంటికి ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించడంతోపాటు ప్రతి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శ్రీకాంత్, రివర్సల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్, ఎడ్ల రమేష్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బండి లింగస్వామి, ఎంబాడి రాజమల్లు, నల్ల బెల్లి విజేందర్, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి, మండల నాయకులు శ్యామ్ రావు, ఎండి ఖమ్రుద్దీన్, దాసర సతీష్, ఎడ్ల చేరాలు, లంబాడి రవి, అందే ఓదెల్, కుంభం రమేష్ ,నల్లవెల్లి మల్లయ్య, కాసూరి శంకర్ ,దాసర పు రమేష్ , దాసరవు భాస్కర్ ,బండి రామకృష్ణ ,యువజన కాంగ్రెస్ నాయకులు నరేందర్, మహేందర్ ,శ్రీకాంత్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*టేకుమట్ల జనవరి 20 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆహార భద్రత కార్డు ( రేషన్ కార్డు) లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలలో అర్హులను గుర్తించి పారదర్శకంగా జాబితాలు తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట, అసిరెడ్డిపల్లి పంగిడి పల్లె గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించి సర్వేను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు నిర్వహిస్తున్న సర్వేలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీ నందు పరిశీలన నిమిత్తం క్షేత్రస్థాయిలో సర్వే టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక అనంతరం గ్రామసభల ద్వారా ఆమోదం పొందుటకు సంబంధిత జాబితాలు పారదర్శకంగా ఉండాలని సర్వే టీం లకు పలు సూచనలు సలహాలు చేశారు. రైతు భరోసా నిమిత్తం నిర్వహిస్తున్న సర్వేలో సాగులో ఉన్న భూములను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని, సాగు లో లేకుండా ఉన్న భూములను రైతు భరోసా పథకానికి ఎంపిక చేయరాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల ప్రత్యేక అధికారి శైలజ,టేకుమట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనస అనిత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, రాఘవరెడ్డి పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆరేపల్లి నాగేంద్రబాబు, ఆసిరెడ్డి పల్లె పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పంగిడిపల్లె పంచాయతీ కార్యదర్శి ఏక్ శారద, జూనియర్ అసిస్టెంట్ గోక పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు అగమ్యగోచరం

**-ఉపాధ్యాయులు సమయానికి రారు**

**-బడి సమయం ముగియక ముందే ఇంటికి పయనం**

**-విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన**

బయ్యారం,జనవరి20,(ప్రభాతవార్త): బయ్యారం మండలంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు అడిగేవారు లేక పర్యవేక్షణ చేసే అధికారులు రాక కొంతమంది ఉపాధ్యాయులు వారు వచ్చిందే సమయం వెళ్లిందే సమయం. దీంతో గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువులు చెప్పాల్సి ఉన్నా సమయపాలన కొరవడి పిల్లలకు చదువులు అందని ద్రాక్షలా మారాయని ఆయా గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలోని చెరువు ముందు కొత్తగూడెం పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు ఉపాధ్యాయులు సోమవారం ఉదయం గంట ఆలస్యంగా హాజరవుతూ సాయంత్రం 4గంటలకే బడిలోని పిల్లలను రోజు ఇంటికి పంపిస్తూ కాలం వెళ్లదీస్తున్నట్లు సమాచారం.

**-కొత్తగూడెం స్థానికుడు:పూనెం ఆదిరాజు:**



కొత్తగూడెం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు రోజు ఉదయం 9గంటలకు రావాల్సి ఉండగా గంట ఆలస్యంగా వస్తున్నారు. సాయంత్రం 3.50గంటలకే బడి కట్టేసి పిల్లలను వదిలి వెళ్తున్నారు. ఈ రోజు ఉపాధ్యాయులను అడుగుదామని వస్తే 4గంటలకే బడిలో ఉపాధ్యాయులు వెళ్లిపోయారు.

**-ఎంఈవో దేవేంద్రచారి వివరణ:**



ఇట్టి విషయంపై మండల విద్యాశాఖ అధికారిని వివరణ అడుగగా ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఉదయం 9గంటలకు పాఠశాలలకు హాజరై సాయంత్రం 4.15గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉండాలని తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థుల కోరిక మేరకు 15నిమిషాల ముందే బడిమూసి వేశారని ప్రధానోపాధ్యాయులు సమాచారం ఇచ్చారు. మండలంలో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించని ఉపాధ్యాయులు ఎవరైనా ఉంటే అట్టి సమాచారాన్ని తమకు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

## క్రీడలతో స్నేహబావం పెంపొందుతుంది

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ రూరల్,జనవరి20,(ప్రభాతవార్త):



క్రీడలతో స్నేహబావం పెంపొందుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతకు శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని హామి ఇచ్చారు. అనంతరం డిగ్రీ కళాశాల తరగతి గదులను పరిశీలించి ప్రత్యేక నిధి కింద తరగతి గదులను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బుజ్జి వెంకన్న, పోతరాజు రాజు, కోడి నాగలక్ష్మిశ్రీను, నాయకులు సుదర్శన్, రాజు, శ్యామ్‌రావు, సతీష్, గిరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి20,(ప్రభాతవార్త): మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు అనంతారం గ్రామంలో సీడీఎఫ్ నిధులు రూ.10లక్షలతో సీసీరోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. అందరి సహకారంతో అనంతారం గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఎస్సారెస్పి కాలువ ద్వారా నీటికి ఇబ్బంది అవుతుందని కార్యకర్తలు చెప్పడంతో డీఈతో మాట్లాడి ఒక మనిషిని పెట్టించడం జరిగిందని రజాలిపేట దగ్గర మట్టి ఎక్కువగా పూడుకపోవడం వల్ల అది బంద్ అవుతుందని తెలిపారు. ఆ పూడిక తీసివేయించి నీరు వచ్చే విధంగా తప్పకుండా కృషిచేస్తానన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కొరుకున్న నాయకునికి టికెట్ ఇచ్చి వారిని గెలిపించి అభివృద్ధి చేసుకునే దిశగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జెన్నారెడ్డి మురళీధర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కౌన్సిలర్ కోడి నాగలక్ష్మిశ్రీను, గరపాటి సాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మరిపెడ,జనవరి20,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటి పరిధిలో డ్రైనేజి, సిసిరోడ్లు లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తిచేసి మున్సిపల్ అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని శ్రీరామవిలాస్ బజార్, సెయింట్ అగస్టీన్ స్కూల్, మార్కెట్ రోడ్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై ఈ నెల 21నుండి 24వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారిగా కచ్చితంగా సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. గ్రామసభల్లో ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నోటీస్ బోర్డులో అర్హత జాబితాను ప్రచురించాలన్నారు. గ్రామ సభలో ఎలాంటి పొరపాట్లు జరిగినా సదరు అధికారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ తనిఖీలో తహశీల్దారు సైదులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి

బయ్యారం,జనవరి20,(ప్రభాతవార్త): సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా తక్షణమే రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారానే అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నేటి వరకు భారత దేశంలో అనేక వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదని, విద్యకు, ఉపాధికి సైతం దూరంగా, వెనుకబాటుకు గురవుతున్నారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు అమలైన 10సంవత్సరాల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు అంతరిస్తే రిజర్వేషన్ల అమలు అవసరం లేదన్నారు. ఈ దేశంలో మనువాద బ్రాహ్మణిజం వేళ్లనుకొని ఉండడంతో అంతరాలు అంతరించకపోగా రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. వర్గీకరణ ఉద్యమానికి సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పూర్తిగా మద్దతు తెలుపుతుందని, సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రతి పోరాటంలో భాగస్వామ్యం అవుతున్నామన్నారు. అనేక నిర్బంధాలకు, అరెస్ట్‌లకు సైతం వెనుకడుగు వేయకుండా సిపిఐ(ఎం.ఎల్)నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లు అట్టడుగు వర్గాల ప్రజలకు అమలయ్యేంత వరకు నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మహబూబాబాద్,జనవరి20,(ప్రభాతవార్త):



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయభావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలన్నారు. జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ గౌరవ వందనం పరేడ్ కార్యక్రమాలను పోలీస్‌శాఖ చేపట్టాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం నిర్వహణ మున్సిపల్ కమిషనర్‌కు సూచిస్తూ వేదికను పుష్పాలంకరణ చేపట్టాలని ఉద్యానశాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్య అతిథులుగా ఆహ్వాన పత్రాలు అందించడం, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాన్ని రెవెన్యూశాఖ పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రం, 108వాహనం సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జెడ్పిసీఈవో పురుషోత్తం, ఆర్డీవో కృష్ణవేణి, డీఎస్పి తిరుపతిరావు, ఆయాశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ రూరల్,జనవరి20,(ప్రభాతవార్త):



గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం మండలంలోని చొక్లతండా పంచాయతీ పరిధిలోని మేగ్యతండాలో సిడిఎఫ్ నిధులు రూ.5లక్షలతో మంజూరైన సైడ్‌డ్రైనేజి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్‌ల నిర్మాణ పనులు చేపడుతామన్నారు. గ్రామాల్లో గ్రామసభ ఏర్పాటు చేసుకొని రేషన్‌కార్డులు మీ పేరు మీద ఉన్నాయో లేవో చెక్ చేసుకోవాలని లేనివారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి 26నుండి కొత్తరేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, సుందర్‌నాయక్, మురళి, సురేష్, రమేష్, బాలకిషన్, నరేందర్, హోళి, కొండయ్య, శ్రీను, శేఖర్, అంజిబాబు, సెక్రటరీ మాధవి, ఎఈ రాజశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

గార్ల, జనవరి20 (ప్రభాతవార్త): డబ్బులు బెట్టింగ్ పెట్టి కొంతమంది పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి బుద్దారం తండా సమీపంలోని ప్రైవేటు స్థలం కింద కొంతమంది కలిసి పేకాట ఆడుతున్నట్లు అందిన నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్‌లో భాగంగా పేకాటస్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత పేకాటరాయుల నుండి 6360రూపాయల నగదు, 6సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడినా, సహకరించినా చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు.

# పంటలు ఎండుతున్న పాలకులకు పట్టింపు లేదా...!

**-పంట కాలువలను పట్టించుకోని సంబంధిత అధికారులు**

**-అన్నదాతలు శ్రమదానంతో పెద్ద కాల్వ మరమ్మత్తులు**

**-అధికారులు, పాలకులు, పట్టించుకోండి...**

**అన్నదాతల వేడుకోలు**

*నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త*



పాలకులు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో యాసంగి పంటకు నీళ్లు అందించే పెద్ద తూము పెద్ద కాల్వను రైతులే శ్రమదానంతో పంట కాలువను మరమ్మత్తు చేసుకున్న సంఘటన మండలంలోని రుద్రగూడెం శివారు రంగాయ చెరువు పెద్ద తూము పెద్ద కాలువ వద్ద చోటు చేసుంది. ఆయకట్ట రైతుల కథనం ప్రకారం మండలంలోని వ్యవసాయ ఆధారిత పెద్ద చెరువు పేరుగాంచిన రంగాయచెరువులోకి గోదావరి జలాలతో అన్నదాతల పంటలకు ఎలాంటి సాగునీరు ఇబ్బంది లేకుండా ఉండేందుకు పాలకులు ఏర్పాటు చేసిన విషయం విధీతమే. ఈ నేపథ్యంలో గత రెండు నెలల నుండి ఆయకట్ట రైతులు ఈ రంగయ్య చెరువు ద్వారా వచ్చే సాగునీటిపై ఆధారపడి యాసంగి నాట్లు వేసుకున్నారు. నాట్లు వేసిన నాటి నుండి నేటి వరకు ప్రస్తుతము నాట్లు వేస్తున్న రైతులకు సైతం రంగాయచెరువు పెద్ద తూము పెద్ద కాలువ సరిగా లేక పిచ్చి మొక్కలతో కూడి పోయి ఉండడంతో చివరి ఆయకట్ట వరకు సాగు నీరు అందక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలు ఎండుతున్న పాలకులకు పట్టింపు లేదా అని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఇబ్బందులు పడుతున్న అటు పాలకులకు ఇటు సంబంధిత అధికారులకు పట్టింపు లేకపోవడంతపై అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద చెరువు పెద్ద కాల్వకు సంబంధించిన ఆయకట్ట రుద్రగూడెం గ్రామ రైతులు అటు పాలకులు చేస్తారని, ఇటు అధికారులు చేస్తాని ఎదురు చూసి చూసి వేసారి పోయి అన్నదాతలు సమూహంగా ఏర్పడి మనపని మనమే చేసుకుందామంటూ శ్రమదానంతో పెద్ద కాల్వను మరమ్మత్తు చేయడంతో పాటు కాల్వలో ఉన్న పిచ్చిమొక్కలను కూడిన మట్టిని తొలగించి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు. అన్నదాతలంటే పాలకులకు, అధికారులకు ఇంత చిన్న చూపా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్నప్పటికి సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారని పలువురు రైతుల వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు తమ సమస్యపై దృష్టి పెట్టి రంగాయచెరువు పెద్దతూము, పెద్దకాల్వలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలతో కూడిన మట్టిని తొలగించి చివరి ఆయకట్టు వరకు పంట పొలాలకు సాగునీరు అందించి అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరారు. పెద్ద తూము పెద్ద కాలువను శ్రమదానంతో రైతులే మరమ్మత్తులు చేసుకోవడంతో మండల ప్రజలు అభినందించారు. ఇందులో మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందని రైతులు గాదె మోహన్‌రెడ్డి ఎరుకల లింగారెడ్డి అనుముల ముత్తారెడ్డి మూడు సారయ్య మాజీ సర్పంచ్ నూనావత్ మంగ్యా, కశ్వజ్వాల బ్రహ్మాచారి, గోపు జైపాల్‌రెడ్డి, జినుకల గోపి తదితర రైతులు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## మృతి చెందిన కార్యకర్తలకు బిఆర్ఎస్ అండ

*ఇనుగుర్తి,జనవరి 20, ప్రభాతవార్త*



మండలంలోని కోమటిపల్లి బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి నీలం వెంకన్న ఇటీవల మృతి చెందగా,కుటుంబానికి గ్రామ పార్టీ శాఖ ఆధ్వర్యంలో రూ.34వేల 2వందలు ఆర్దిక సహాయం చేసి,కుటుంబానికి భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రమధానం తూములో చెత్తా తొలగింపు

*ఇనుగుర్తి,జనవరి 20, ప్రభాతవార్త*



రైతుల శ్రమధానం.తూములో చెత్తా తొలగింపు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.మండల కేంద్రంలోని గుంటి చెరువు 2వ తూము గత కొన్ని రోజులుగా ఇరిగేషన్ అధికారులకు విషయం చెప్పినా స్పందించకపోవడంతో రైతులే శ్రమధానం చేసుకుని,తూములో ఇరుకున్న మట్టి,రాళ్ళవంటి వాటిని తొలగించుకోవడంతో తూమునుండి నీరు బైయటకు వస్తుండంతో రైతులు చేసిన శ్రమకు ఫలితం దక్కిందని ఆనందిస్తునే,మరొపక్క ఇప్పటికైనా అధికారులు స్పందించి తూము మరమత్తులు వెంటనే చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

*చెన్నారావుపేట, జనవరి 20, ప్రభాతవార్త*



పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఒరుగంటి రత్నాకర్(30) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో మధ్యానికి బానిసన అయ్యారు. నిత్యం తాగుతుండడంతో కుటుంబ సభ్యులు డిసెంబర్ 30న మందలించడంతో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగుడు ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతుడి తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## పారదర్శకంగా సర్వే చేపట్టాలి

*దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేవిధంగా పకడ్బందీగా సర్వే చేయాలని ఎంపిడివో డాక్టర్ లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో సోమవారం రైతు భరోసా రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని వివరాలు పూర్తి స్థాయిలో సమాచారం తీసుకోవాలన్నారు. అవసరమైన డేటాను సక్రమంగా సేకరించి నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్, ఏఈవో విజయ్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు డీ ఇద్దరికి గాయాలు

*దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త*





రెండు ద్విచక్ర వాహనాలు డీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని గిర్నిబావిలో సోమవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ తండాకు చెందిన లావుడ్య మోహన్ తన స్వగ్రామం నుండి హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గిర్నిబావి సమీపంలో మోహన్‌కు తీవ్రంగా గాయపడ్డాడు. ఎదురుగా వస్తున్న దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పర్లపల్లి శ్యామ్‌సుందర్ పరస్పరం డీకొట్టడంతో ఇరువురికి గాయాలయ్యాయి. గాయాలపాలైన ఇరువురిని 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.

**-రోడ్డు ప్రమాదంలో మరొకరికి గాయాలు....**

దుగ్గొండి మండలం వెంకటాపురం బీసీ కాలనీలో అదుపు తప్పి వేగంగా నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంకటాపురం గ్రామానికి చెందిన పెసరు గంగాధర్ పనినిమిత్తం నర్సంపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా బీసీ కాలనీలో గ్యాస్ వాహనం వెళుతుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చి డీకొట్టాడన్నారు. దీంతో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎస్ఐ గంగాధర్‌ను 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజిఎంకు తరళించారు. ఈ కార్యక్రమంలో వాహనం పైలెట్ రాజు రేణుకలు వెంటనే స్పందించి ఎంజిఎంకు తరళించారు.

## నేటి నుండి ఇందిరమ్మ గ్రామ సభలు

*నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలతో పాటు కొత్త రేషన్ కార్డులను అందించేందుకు ఇటీవల గ్రామాలలో అర్హులను గుర్తించేందుకు ఆయా శాఖల అధికారుల ద్వారా సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈ నెల 21 నుండి 27 వరకు మండలంలోని తేదిల వారిగా ఆయా గ్రామాలలో అర్హులను ఎంపిక చేసిందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసీల్దార్, నల్లబెల్లి గ్రామ ప్రత్యేకాధికారి ముప్పు కృష్ణ పేర్కొన్నారు. గ్రామాల వారిగా తేదిలను ప్రకటించిన రోజు ఆయా గ్రామాల గ్రామస్తులు తప్పనిసరిగా గ్రామ సభకు హాజరుకావాలని ఆయన కోరారు.

## జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ

*నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని దస్తగిరిపల్లి రుద్రగూడెం గ్రామాల ప్రజలను జిల్లా వ్యవసాయ అధికారి కే. అనురాధ సోమవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా సాగుకు యోగ్యం కాని భూమిని గుర్తించడం జరిగిందని సర్వే నెంబర్‌లతో ఇటుక బట్టీలు, గోదాముల నిర్మాణం, గృహాలు నిర్మించుకున్నట్లయితే వాటిని సాగుకు యోగ్యం కాని భూములుగా గుర్తించాలని క్రింది స్థాయి అధికారులకు ఆమె ఆదేశించారు. రైతు భరోసా కార్యక్రమంలో పారదర్శకంగా వ్యవహరించాలని స్థానిక మండల వ్యవసాయాధికారి రజితతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు శివకుమార్, విశ్వబాను, రెవిన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, రైతులకు సూచించారు.

## ప్రభుత్వ పథకాలపై గ్రామసభలు నిర్వహించాలని అధికారులకు సూచించిన : తాసిల్దార్ రమాదేవి,

*కొత్తగూడెం జనవరి 20 (ప్రభాతవార్త)*

ఈ నెల 21నుండి 24 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ హౌసింగ్ పథకాలపై గ్రామ సభలు నిర్వహించాలని, మండలంలోని ఆయా శాఖ అధికారులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సోమ



వారం సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ రమాదేవి,ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సభలు నడిపేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. తాటి వారి వేంపల్లి జిపి స్పెషల్ అధికారిగా తాసిల్దార్ రమాదేవి, గోపాలపురం జిపి స్పెషల్ అధికారిగా ఏటి డబ్ల్యు ఓ భాస్కర్, బత్తులపల్లి కి ఏఈఓ ముని ప్రసాద్, చెరువు ముంద తండ కు ఆర్ ఐ పరమేష్, వేలుబెల్లి టి ఏ రమేష్, గోవిందపురం స్పెషల్ ఆఫీసర్ ఏవో జక్కుల ఉదయ్, పెగడపల్లి విష్ణు వర్ధన్ స్పెషల్ ఆఫీసర్, ఎద్దులపల్లి ఏ ఈ ఓ వినోద్ కుమార్, గుండం వాసు దేవా రెడ్డి, టిఎ కోటేష్, ముష్మి రమేష్ కృష్ణ ఎంపీఓ స్పెషల్ ఆఫీసర్, రామన్నగూడెం రమేష్ ఎం పి ఎస్ ఓ, పొగుళ్లపల్లి ఏఈఓ యశ్వంత్, దుర్గారం,కార్లయి టి ఏ రాధిక, మొండ్రాయి గూడెం రవీంద్ర ప్రసాద్ ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్, కొత్తపల్లి జి లక్ష్మీనారాయణ ఎంఈఓ స్పెషల్ ఆఫీసర్, గుంజేడు రాజు ఏఈఓ, కొత్తగూడ వనమాల జూనియర్ అసిస్టెంట్, జంగమని గూడెం ఏపీఓ భీమ్లా నాయక్, కోనాపూర్ టిఏ రాజు, ఎంచగూడెం ఏఈ నరేష్ ఎం బి జి పి స్పెషల్ ఆఫీసర్, ఓటాయి శివ ఏఈ ఎంబి జి పి స్పెషల్ ఆఫీసర్, రేణ్యాతండా ఏఈఓ అరవింద్, సాదిరెడ్డిపల్లి జుమా కిలాల్ రికార్డు అసిస్టెంట్ లను నియమించినట్లు వారు తెలిపారు.

## విద్యుత్ ఘాతానికి పూరి గుడిసె దగ్ధం

*కొత్తగూడ జనవరి 20 (ప్రభాతవార్త)*

విద్యుత్ ఘాతానికి పూరి గుడిసె దగ్ధం మైన సంఘటన మండలంలోని చెరువు ముందు తండా గ్రామపంచాయితీ లో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గుగులోతు లచ్చిరాం కూలి పనికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై పూరిగుడిశా పూర్తిగా కాలిపోవడం జరిగింది. గుడిసెలో బియ్యం వంట సామాగ్రి బట్టలు కొంత నగదు కాలిపోయారని, సుమారుగా లక్ష రూపాయలు నష్టం వాటిలిందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు



## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్

*కొత్తగూడ జనవరి 20 (ప్రభాత వార్త)*

మండలం లోని కిష్టపురం క్రాస్ రోడ్డు లో ఎదురెదురుగా సోమవారం ఢీ కొన్నాయి.ఇరువురికి గాయలతో రోడ్డు పైన ఇబ్బందులు పడుతున్నారు అటు వైపు నుంచి మండల కేంద్రం నీకి వస్తున్న కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ గాయపడిన ఇరువురిని చూసి తన వాహనం లో ఎక్కించుకొని ప్రభుత్వం ఆసుపత్రి లో చేర్పించి ప్రథమ చికిత్స చేపించి వారి కుటుంబం సభ్యులకు విషయం తెలియజేసారు.ఆపద లో ఉన్నవారిని కాపాడి ఆసుపత్రి లో చేర్పించిన మల్లెల రణధీర్ కు గాయపడిన వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## యాదవ సంఘం జిల్లా కోఆర్డినేటర్ బొల్లు రవి

*కొత్తగూడ జనవరి 20 (ప్రభాతవార్త)*

తెలంగాణ యాదవ మహాసభ యాదవ సంఘం జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు ఆధ్వర్యంలో నూతన కమిటీ వేయడం జరిగింది కొత్తగూడ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బొల్లు రవి యాదవ్ జిల్లా కోఆర్డినేటర్ గా ఏకగ్రీవంగా నియమించడం జరిగింది సూత్రపు రాజు బొల్లు రవి గారికి కోఆర్డినేటర్ గా నియామక పత్రం సోమవారం అందజేశారు.బొల్లు రవి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు జిల్లా యాదవ సంఘానికి నా వంతుగా సంఘ అభివృద్ధి కి కృషి చేస్తానని,జిల్లా అధ్యక్షులు సూత్రం రాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

*కొత్తగూడ జనవరి 20 (ప్రభాతవార్త)*

మండలంలోని రామన్నగూడెం కు చెంది నసుంచ వెంకటేశ్వర్ల కు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధిరూ.70 వేల చెక్కును సోమవారం కాంగ్రెస్



పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య ,లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్,దేస్య మండల నాయకులు, తోలం అనంత రావు చెక్కును అందజేశారు.

## గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించాలి

*గూడూరు, జనవరి 20, (ప్రభాతవార్త)*

ప్రభుత్వ పథకాలలో లబ్దిదారుల ఎంపిక కొరకు ఈనెల 21 నుండి మండలంలోని గ్రామాలలో నిర్వహించనున్న గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పోరేషన్ ఇడి శ్రీనివాస్‌రావు కోరారు. గ్రామ సభల నిర్వహణ గురించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులు, ఉద్యోగులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డుల జారీకి సంబంధించి అర్హులుగా గుర్తించిన వారి వివరాలను వెల్లడించేందుకు ఈ గ్రామసభలు ఈనెల 21 నుండి 24 వరకు ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామాలలో నిర్వహించడానికి ఐదుగురు అధికారుల నేతృత్వంలో ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపిడిఓ, తహసీల్దార్, ఎంపిఓ, డిటి, ఎఓల ఆధ్వర్యంలో గ్రామసభల నిర్వహణ ఉంటుందని అన్నారు. గ్రామసభల్లో చదివిన జాబితాల్లో లేకుండా ఉన్న వారి నుండి కొత్తగా ధరఖాస్తులు స్వీకరించాలని, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కూడా నూతనంగా ధరఖాస్తులు తీసుకోవాలని, ఆత్మీయభరోసా, రైతు భరోసా పథకాల కొరకు కూడా జాబితాలో లేని వారు కొత్తగా ధరఖాస్తులు అందజేస్తే తీసుకోవాలని సూచించారు. గ్రామసభలో అందజేసే ప్రతి ధరఖాస్తును తీసుకోవాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణకు వచ్చే అధికారులకు ఆయా పంచాయతి కార్యదర్శులు సహకరించాలని ప్రత్యేకాధికారి కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వీరస్వామి, తహసీల్దార్ స్వేత, ఎంపిఓ సత్యనారాయణ, వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, ఎమ్మీఓ రవికుమార్, గ్రామపంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.






## బోగస్ ఓట్లను తొలిగించాలి

*గూడూరు, జనవరి 20, (ప్రభాతవార్త)*

త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో గూడూరు గ్రామపంచాయతి పరిధిలో నూతనంగా నమోదవుతున్న బోగస్ ఓట్లను తొలిగించాలని బిఆర్‌ఎస్ పట్టణ కమిటీ నాయకులు డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం స్థానిక తహసిల్ కార్యాలయంలో ఎఎస్ఓ సుమలతకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు పక్క గ్రామాలకు చెందిన వారు స్థానికంగా ఉండకుండానే వారి పేర్లను గూడూరు ఓటర్ల జాబితాలో చేర్పిస్తున్నారని ఆరోపించారు. ఒక గ్రామంలో ఆరు మాసాల పాటు నివాసం ఉంటూ, వారు నివసిస్తున్న ఇంటి నంబర్లను ధరఖాస్తులో చూపించాలని, అలా లేకుండానే ఓటరు నమోదు చేసుకుంటున్నారని అన్నారు. దీనిపై సరైన విచారణ చేయకుండానే బిఎల్‌ఓలు కూడా అప్రూవల్ చేస్తున్నారన్నారు. స్థానికంగా నివాసము దకుండా ఓటరు జాబితాల్లో తమ పేరు నమోదు చేసుకుంటున్నవారిని అధికారులు గుర్తించి తొలిగించాలని వారు డిమాండ్ చేసారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బీదురు వెంకన్న, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీంపాషాలతో పాటు భూక్య సురేష్‌నాయక్, రాజారాం, యాదగిరి, రమేష్, వెంకన్న, రాములు పాల్గొన్నారు.

## హెచ్ఎంపై దాడి పట్ల ఉపాధ్యాయుల నిరసన

*గూడూరు, జనవరి 20, (ప్రభాతవార్త)*

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ హైస్కూల్ హెచ్ఎం కంబాపల్లి రాములుపై జరిగిన దాడి ఘటనను మండలంలోని ఉపాధ్యాయులు ముక్త కంఠంతో ఖండించారు. ఈమేరకు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. హెచ్ఎంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్, టిఎస్‌యుటిఎఫ్, పిఆర్టీయుటిఎస్, డిటిఎఫ్, ఎటిఎ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ఈక ఆదినారాయణ, దబ్బగట్ల రమేష్, రవిచంద్ర, ఈసాల లక్ష్మయ్య, ముయ్యబోయిన వెంకన్న, పార్నంది రామయ్య, ఊకె శ్రీనివాస్, గుంటి శ్రీను, కమలాకర్‌రెడ్డి, మోకాళ్ల వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## బిజెపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రమేష్

*కేసముద్రం, జనవరి 20, (ప్రభాతవార్త)*

భారతీయ జనతాపార్టీ కేసముద్రం మండలశాఖ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన ఉప్పునూతల రమేష్ సోమవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక గణపతి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో బిజెపి బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, తనకు అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దల నమ్మకానికి న్యాయం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా రమేష్‌ను పార్టీ శ్రేణులు శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం శశివర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు వల్లపు వెంకటేశ్వర్లు, ఒలం శ్రీనివాస్, రడం వెంకన్న, వేముల కొమ్మాల్‌రెడ్డి, పైండ్ల శ్రీనివాస్, రామదుగు వెంకటాచారి, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరచారి, ఉపేందర్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, గోపాల్‌రెడ్డి, కరుణాకర్, రాములు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

### హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

శాయంపేట మండలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను క్షేత్ర స్థాయిలో తనిఖీ

**శాయంపేట జనవరి 20, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా పకడ్బందీగా సర్వేను చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శాయంపేట,పత్తిపాక గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్షేత్ర స్థాయిలో సర్వే బృందాల పనితీరును తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హత కలిగిన లబ్దిదారులను అందించేందుకు సర్వే లో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తుల స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకుంటామని,మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ ప్రజలను కోరారు.ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, డి డబ్ల్యు ఓ జయంతి, మండల ప్రత్యేక అధికారులు, స్థానిక తహసీల్దార్ కల్వల సత్యనారాయణ.ఎంపిడిఓ ఫణి చంద్ర, పరకాల ఏసిపి సతీష్ బాబు, ఏవో గంగా జమున, ఆర్ఐ రమేష్ ఖన్నా,ఏ ఈ ఓ లు పంచాయతీ కార్యదర్శులు మడికొండ రత్నాకర్, రాజారాం,స్థానిక ఎస్సై జక్కుల పరమేష్, తదితరులు ఉన్నారు.





## అట్టహాసంగా పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

### జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్



**మహబూబాబాద్,జనవరి20,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో అన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2025 క్రీడలు ఈ నెల 21,22,23తేదీల్లో నిర్వహిస్తున్నందున సోమవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ వివిధ విభాగాల క్రీడాకారులకు కంటిజెంట్స్‌కు దుస్తులు పంపిణీ చేశారు. నేటి నుండి మూడు రోజుల పాటు పరుగుపందెం, షార్ట్‌పుట్, క్యారమ్స్, చెస్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, టెన్నికాయిట్, బాడ్మింటన్, టగ్ ఆఫ్ వార్, లెమన్ స్పూన్, మూజికల్ చైర్, గన్ని జంప్ తదితర విభాగాల్లో క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పిలు శ్రీనివాస్, విజయ ప్రతాప్, డిఎస్పి మోహన్, ఆర్.ఐలు అనిల్, భాస్కర్, సిఐలు చంద్రమౌళి, హతిరాం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సభలను ఖచ్చితమైన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్,జనవరి20,ప్రభాతవార్త:**
ఈ నెల 21 నుండి 24వరకు గ్రామ సభలను ఖచ్చితమైన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మాచారిలతో కలిసి వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇల్లు పథకాలపై ఈ నెల 21 నుండి 24వరకు షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించాలన్నారు. గ్రామ సభలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రదర్శించాలన్నారు. గ్రామ సభల్లో వచ్చే పిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామసభల తీర్మాణం ప్రతులను జాగ్రత్తగా భద్రపరుచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, జిల్లా, మండల,గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త , జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**
గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గ్రామసభలు నిర్వహణపై సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొదటిదశలో క్షేత్రస్థాయి విచారణ సజావుగా,సక్రమంగా చేశారని అదే స్ఫూర్తితో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. 16వ తేది నుండి 20వ తేది వరకు జరిగిన క్షేత్రస్థాయి విచారణ పట్ల భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని అభినందించారు. ప్రజలు కూడా సహకారం అందించారని అభినందించారు. 21 నుండి 24వ తేది వరకు నిర్వహించనున్న గ్రామసభలో ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేయాలని ముందస్తు సమాచారం అందించి ఆహ్వానించాలని సూచించారు. గ్రామసభలు ప్రారంభానికి ముందు ప్రభుత్వం నుండి వచ్చిన సందేశాన్ని చదివి వినిపించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీతో సహా 72 గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 26వ తేది నుండి రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేకంగా 4 కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్లలో నమోదులు చేయాలని సూచించారు. గ్రామసభల నిర్వహణలో పారదర్శకత పాటించి, ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని ఆదేశించారు. అన్ని గ్రామసభలలో అర్హులైన కుటుంబాల ముసాయిదా జాబితా ప్రదర్శించాలని తెలిపారు. లబ్దిదారుల జాబితాను చదివి వినిపించిన తర్వాత తుది జాబితాకు గ్రామ సభ ఆమోదం పొందాలని, అట్టి జాబితాలో పొందుపర్చిన వివరాలపై ఏవైనా అభ్యంతరాలు స్వీకరించాలని తెలిపారు. గ్రామసభలో ముసాయిదా లబ్దిదారుల జాబితాలో అభ్యర్థనలు వచ్చినచో అట్టి అభ్యర్థనలను స్వీకరించి సాఫ్ట్‌వేర్‌లో అదే రోజు డాటా ఎంట్రీ చేయాలన్నారు. గ్రామసభలు నిర్వహణపై టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. గ్రామసభల్లో గ్రామ పంచాయతీ, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్, డిపిఓ నారాయణ రావు,అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త:**
మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక అమలు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తాం.అధికారులు మంచి మనసుతో పనిచేస్తూ ప్రజలలో స్థిర స్థాయిగా నిలిచిపోవాలి.రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, మహిళా సంఘాల సభ్యులు అన్ని రంగాల్లో ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్ సంపత్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ మహిళా క్యాంటీలను ఏర్పాటు చేస్తున్నామని, మహిళలు అన్ని రంగాలలో ఎదగడానికి ప్రత్యేక చోరువ తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో భాగంగా కార్పొరేట్ కంపెనీల సహాయంతో 8 గ్రామాలను దత్తత తీసుకొని రెండున్నర కోట్ల రూపాయలతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని జిల్లాలోని అన్ని గ్రామాలలో రోడ్డు డ్రైనేజీ పనులను చేపట్టి సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. జిల్లా ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నిర్మాణ పనులు ఐదు కోట్ల 11 లక్షల రూపాయలతో హైటెక్ తరహాలో నిర్మించడంతో పాటు ఏటూర్ నాగారంలో బస్ డిపో ఏర్పాటు కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నాణ్యత తో పూర్తి చేయాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యాటక ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని యోనిస్కో గుర్తింపు పొందిన రామప్ప తో పాటు లక్నవరం, సమ్మక్క సారలమ్మ జాతర, బొగత జలపాతం పర్యాటకులను ఆకట్టుకునే విధంగా దట్టమైన అటవీ ప్రాంతంలో బ్లాక్ బెర్రీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలోని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందడానికి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నామని, ఈ శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు మంచి మనసుతో పనిచేస్తూ ప్రజలలో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, డిపిఓ దేవరాజ్, ఏపీడీ బాలస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం

## పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్

*పరకాల జనవరి 20 (ప్రభాత వార్త )*

కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే జరుగుతుందన్నారు. జనవరి 26 నుండి అర్హులందరికీ మరో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తెల్ల రేషన్



కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వార్డులు 5, 6, 7, 8, 18, 19, 20 వార్డుల సభ కొత్తమున్సిపల్ కార్యాలయంలో, 3, 4, 15, 16, 17, 22 వార్డులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 1 ,2 12, 13, 14 వార్డులకు సి.ఎస్.ఐ పాఠశాలలో, 9, 10, 11, 21 వార్డులకు మాదారంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తారని తెలిపారు. రేపటి నుండి నిర్వహించే గ్రామ సభలను లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ రామ్మూర్తి, చిన్నలగోనాథ్, బోచ్చు చందర్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, నాయకులు పసుల రమేష్,మార్క రఘుపతి గౌడ్, అనిల్, సదానందం గౌడ్, మెరుగు శ్రీశైలం, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాస్ వెంకటస్వామి, పోరండ్ల వేణు, ఒంటేరు శ్రావణ్, బొమ్మ కంటి చంద్రమోళి,గడ్డం శివ, ఎండి బాబా, ఏకు బొబ్బిలి, బోచ్చు రవికుమార్, సుదమల్ల కిషోర్ కుమార్, మంద సురేష్, మొగిలి,మోటం చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో తపాలా సేవలుపోస్టల్ ఏఎస్ పి అనంత రామ్ నాయక్

*పరకాల జనవరి 20 (ప్రభాత వార్త )*

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరకాల సబ్ డివిజన్ పోస్టల్ ఏ ఎస్ పి అనంత రామ్ నాయక్ ప్రజలను కోరారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని ఉప తపాలా కేంద్రం ను పోస్టల్ ఏఎస్ పి అనంత రామ్ నాయక్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తపాలా శాఖ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాణిజ్య బ్యాంకుల కంటే పోస్ట్ ఆఫీస్ లో పొదుపు ఖాతాను తీసుకొని డిపాజిట్లు పెడితే అధిక వడ్డీ రేట్లు అందిస్తుందని తెలిపారు. 550 రూపాయలతో 10 లక్షలు, 750 రూపాయలతో 15 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందుబాటులోకి తెచ్చిందని, వాటితోపాటు జీవిత బీమా, సుకన్య సమృద్ధి యోజన అకౌంటు, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్స్, కిసాన్ వికాస్ పత్ర, మంత్లీ ఇన్కమ్ స్కీమ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, వివిధ రకాల డిపాజిట్లు, మహిళలకు, వితంతులకు, వికలాంగులకు పెన్షన్లను ఇచ్చే విధానాన్ని కూడా తపాలా శాఖలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రానున్న రోజులలో రైతులకు ఎరువులను, కిసాన్ యోజన పథకం ద్వారా కూడా రైతులకు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సబ్ పోస్ట్ మాస్టర్ కృష్ణ, శివకుమార్, సాంబయ్య, రాజు, ప్రవీణ్, సోమేశ్వర్, వెంకటేష్, యూసఫ్ పాష,విద్యాసాగర్, సాయి కృష్ణ,రమేష్ బాబు, రమేష్, బీపీఎంలు,ఏబీపీఎంలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామ సభలకు ప్రజలు అందుబాటులో ఉండాలి: పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

*పరకాల జనవరి 20 (ప్రభాత వార్త )*

పరకాల మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో మంగళవారం నుంచి ఈనెల 23 వరకు గ్రామ సభలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రజలు అందుబాటులో ఉండాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల గ్రామ సభల ఆమోదం మేరకు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీఓ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో



ప్రజా పాలనలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను ఇటీవల ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే చేసి లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గద ర్శకాల ననుసరించి ఈ నెల 16 నుండి గ్రామాలలో అధికారులు విచారణ జరిపి తయారు చేసిన జాబితాలను 21 నుండి గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు మంగళవారం 10.30 కు అలియాబాద్ , మల్లక్క పేట్ , హైబోత్ పల్లి మధ్యాహ్నం 2 గంటలకు లక్ష్మీపూరం,22న 10.30 కు పోచారం, వెంకటాపూర్ మధ్యాహ్నం 2 గంటలకు కామారెడ్డి పల్లి, పైడిపల్లి,23న 10.30 కు నాగారం, వెల్లంపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను చదివి వినిపిస్తారన్నారు. ఎవరైనా అర్హత కల వారి పేర్లు జాబితా లో రానట్లైతే వారు దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ఒక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## గీత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.. గౌని సాంబయ్య గౌడ్

*ప్రభాతవార్త సుబేదారి: జనవరి 20*

రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు డిమాండ్



చేశారు. సోమవారం తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏడాది నుండి పెండింగ్ లో ఉన్న గీతా కార్మికుల ఎక్స్గ్రేషియాలు వెంటనే చెల్లించాలని, సేఫ్టీ మోకులకు బడ్జెట్ కెటాయించి తక్షణమే అందరికి అందించాలని, 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమి కేటాయించాలని, గీతాకార్మిలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బుర్ర సుధాకర్ గౌడ్, వల్లాల గంగాధర్ గౌడ్ బత్తిని నాగరాజుగౌడ్, నరసయ్య గౌడ్, మెరుగు వీరస్వామి, జరగాని లక్ష్మీనారాయణ, మడ్డి రాజారాం, బత్తిని శ్రీనివాస్, గట్టు కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసి టీఎన్జీవో

*ప్రభాతవార్త సుబేదారి:*

హన్మకొండ జిల్లాకు విచ్చేసిన ఎమ్ ఎల్ సి తీన్మార్ మల్లన్నను రాంనగర్ లో టీఎన్జీవో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని, ఉద్యోగులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రామునయక్ , లక్ష్మీ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ ఖన్నా,రాజీవ్, అనూప్ పాల్గొన్నారు.



## కొండాపురం గ్రామంలో యూత్ కమిటీ ఎన్నిక

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 20*

పాలకుర్తి ఎమ్మెల్యే శశి రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ రోజు రాయపర్తి మండలం,కొండాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గ్రామ యూత్ అధ్యక్షుడు



కన్నబోయిన రాజు మరియు ఉపాధ్యక్షుడు కోల రాకేష్ మరియు జనరల్ సెక్రెటరీ పాక మహేందర్ గార్లను ఎకగ్రీవగా యూత్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేంద్ర రావు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెరా కళ్యాణ్ గౌడ్, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ ఖదీర్ మరియు ప్రధాన కార్యదర్శి రదరపు రాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్ మరియు ముఖ్య నాయకులు నాయకులు మాదారపు అశోక్ , రాసమాల సుధాకర్, కనుకుంట్ల అశోక్, నూనె సుమన్ ,పెదగొని సంతోష్ ,తరాల రాజు అనబత్తుల ముఖేష్ అనబత్తుల నరేష్ కనుకుంట్ల సతీష్ చంద్ర కనుకుట్ల శ్రావణ్ చంద్ర కనుకుట్ల మధుకర్ కొండ సంతోష్ బొమ్మగాని రవి ఆవిరిల్ల లింగన్న అశోక్ తేరాల రాజు కన్నబోయిన రవి కోల వెంకటేష్ కోల అరవింద్ ఎనగ పాల్గొన్నారు.

## గన్నారం గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ సత్య శారద

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 20*

1. రైతు భరోసా 2. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3. కొత్త రేషన్ కార్డుల జారీ 4. ఇందిరమ్మ ఇల్లు పథకాల లబ్ధిదారులు ఎంపిక లో భాగంగా తేదీ:20.01.2025 రోజున గౌరవ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీమతి సత్య శారద ఐ.ఏ.ఎస్. వరంగల్ గారు రాయపర్తి మండలం గన్నారం గ్రామపంచాయతీనీ సందర్శించి అర్హులైన వారికి 100 లబ్దిని చేకూర్చేలా ఎంపిక చేయవలసిందిగా ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వరంగల్ శ్రీ. రామ్ రెడ్డి గారు, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి ఏ. నాగమణి గారు, దీలీ Civil supply officer D. సంధ్యారాణి,తహసిల్దార్ ఎం శ్రీనివాస్ గారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ.జి. కిషన్ గారు, మండల పంచాయతీ అధికారి శ్రీ. కె. ప్రకాష్ గారు, అసిస్టెంట్ ఇంజనీర్ (పి. ఆర్)శ్రీమతి శ్రీప్రియ గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి కరుణశ్రీ గారు, మరియు పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖ కార్యాలయ సిబ్బంది గారలు పాల్గొన్నారు.



# మల్లన్నను దర్శించుకున్న కడియం

**ఐనవోలు,ప్రభాతవార్త**

ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని శ్రీ మ ల్లికార్జున స్వామి వారిని స్టేషన్ ఘ న్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ స



మేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందు గా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు,అర్చకులు ఎమ్మెల్యేను ఆల య సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.స్వామివారిని దర్శించుకు న్నాక శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచ నం అందజేశారు.ఎమ్మెల్యే దంప తులకు టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట తెలంగాణ రాష్ట్ర కోఆ పరేటి వ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు,నాయకులు,కార్య కర్తలు తదితరులు ఉన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పరకాల సీఐ క్రాంతికుమార్

**పరకాల జనవరి 20 (ప్రభాత వార్త )**

నేటి ఆధునిక కాలంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పరకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ అన్నారు. సోమవారం రాత్రి నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్, రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని పోలీస్ కళాబృందం సభ్యులు కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు తమ ఆటపాటల ద్వారా



రోడ్డు భద్రత, ఆరోగ్య నియమాలను ప్రజలకు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ భరించాలని సూచించారు.మద్యం మత్తులో ప్రమాదాలు, సైబర్ నేరాలపై పోలీస్ కళాజాత బృంద ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ క్రాంతికుమార్ పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాలలో బాల్య వివాహాలు జరిగినట్లయితే పోలీసులకు, ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. యువత గంజాయి, గుట్కా లాంటి మాదక ద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరి ంచారు. మద్యం మత్తులోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో పయనిస్తూ కన్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సమాజ సేవకు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శివ కృష్ణ, పోలీస్ సిబ్బంది, కళాజాత సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడోత్సవాల నిర్వహణ అభినందనీయం

**కేసముద్రం, జనవరి 20, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడోత్సవాలు, సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని ఎస్ఐ మురళీధర్‌రాజు, విద్యుత్‌శాఖ డిఇ విజయ్‌లు హర్షం వ్యక్తం చేసారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో అక్కడి సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. క్రీడలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. గ్రామీణ యువత ఉన్నత విద్యా లక్ష్యాల వైపు దూసుకుపోతూనే క్రీడల్లో కూడా రాణించాలన్నారు. సమాజహితం కోసం కృషి చేస్తున్నవారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. దురలవాట్లకు జల్సాలకు లోనై జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా, మండల నాయకులు కుర్ర మహేష్, గోడిశాల వెంకన్న, మాద శ్రీను పాల్గొన్నారు.



# కోతులు పట్టించి ఇబ్బందులు తొలిగించారు

**గూడూరు, జనవరి 20, ప్రభాతవార్త**

గూడూరు గ్రామపంచాయతి పరిధిలో విపరీతంగా ఉన్న కోతులను పట్టించి గ్రామస్తులకు వాటి బెడద లేకుండా చేయడం అభినందనీయమని పట్టణంలోని చంద్రుగూడెం వాసులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు రూ



లక్షల మొత్తాన్ని తన స్వంతంగా ఖర్చు పెట్టి కోతులు పట్టించిన స్థానిక మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలును చంద్రుగూడెంలోని పలు వీధులకు చెందిన మహిళలతో సహా పలువురు శాలువాలతో సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా కొమ్మాలునాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తన శక్తి మేరకు సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎండి రసూల్, చంటి స్వామి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా చంద్రుగూడెం ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను కూడా పరామర్శించి సాయమందించినట్లు కొమ్మాలునాయక్ విలేకరులకు తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్ అనుభవాలు అందరికి పంచాలి

## - సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

**జనగామ, జనవరి 20 ప్రభాతవార్త :**

సీనియర్ సిటిజన్స్ వారి అనుభవాలను అందరికీ పంచాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తెలిపారు. సోమవారం జనగామ పట్టణంలోని కోమటిరెడ్డి సుశీలమ్మ, రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోంను సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ ఉన్న సీనియర్ సిటిజన్స్‌కు చట్టాలపై అవగాహన నిర్వహించారు. అనంతరం అక్కడ ఉన్న వయోవృద్ధులతో (సీనియర్ సిటిజన్స్) మాట్లాడుతూ వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ మాట్లాడుతూ మీ అనుభవమును అందరికీ పంచాలని, మీ అనుభవాలు ఇప్పుడు ఉన్న పిల్లలకు చాలా ఉపయోగ పడుతుందన్నారు. అలాగే మీకుఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే ఒక కాగితంపై రాసి జిల్లా న్యాయసేవ అధికారిసంస్థకు అందజేస్తే తగినచర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ కొన్నిపాటలు పాడారు .అలాగే అక్కడ ఉన్న వయోవృద్ధులకు జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు కోమటిరెడ్డి సుశీలమ్మ, రుద్రమదేవి వయోజనుల హోమ్ ప్రెసిడెంట్ టి.లక్ష్మణ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం.రవీంద్ర పేర లీగల్ వాలంటరీస్ (పీఎల్‌వి) బి.శేఖర్ టి. భీమయ్య పాల్గొన్నారు.



# అభివృద్ధి జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే

## - బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం

**బచ్చన్నపేట, జనవరి 20 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో గంగపురం గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు మాట్లాడిన మాటలు అన్ని అవాస్తవాలని గంగపురం గ్రామ మాజీ సర్పంచ్ , కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు



పిట్టల నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి గంగపురం సర్పంచ్ బిల్లులు రాక ఇబ్బందులకు గురవుతున్నారని మాట్లాడిన మాటలు ఖండిస్తున్నాను అని అన్నారు. గతంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గంగాపురం గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. అప్పుడు జరిగిన అభివృద్ధితప్ప గత పదిసంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోఎలాంటి అభివృద్ధికి గ్రామం నోచుకోలేదని తెలియజేశారు. గతంలో ఎస్సీకాలనీలో కమిటీహాల్, గ్రామంలో సిసిరోడ్లు, 25ఇందిరమ్మ ఇల్లు, కాలభైరవ టెంపుల్ వరకు కంకరరోడ్డు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 250మీటర్ల వరకు సిసిరోడ్డు, ఇంకా 250మీటర్ల వరకు సిసిరోడ్డు వెయ్యడానికి ప్రపోజల్ చేయడం జరిగిందని, అలాగే గ్రామపంచాయతీ భవన్ ఏర్పాటు చేయడానికి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో రానున్న రోజుల్లో నూతన గ్రామపంచాయతీ భవనం కాంగ్రెస్ ప్రభుత్వ హయానలోనే నిర్మించనున్నట్లు తెలియజేశారు. జనగామ ప్రాంత గ్రామాలఅభివృద్ధి కొమ్మూరి ప్రతాపరెడ్డితోనే సాధ్యమని తెలియజేశారు. గ్రామఅభివృద్ధిపై బహిరంగ సవాలుకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

# అదుపుతప్పి బోల్తాకొట్టిన కారు..

## - చికిత్సపొందుతూ ఒకరు మృతి.. పలువురికి గాయాలు

**జనగామ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :**

అతివేగం.. అజాగ్రత్తగా కారునడుపుతూ ముందువెళ్లుతున్న వాహనం తప్పించే క్రమంలో కారు ఒక్కసారిగా అదుపుతప్పడంతో అందులో ఉన్న ఒకరు చికిత్సపొందుతూ మృతిచెందగా పలువురికి గాయాలైన సంఘటన సోమవారం తెల్లవారుజామున జనగామ బైపాస్ రోడ్డులో జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులకు చేసిన ఫిర్యాదు దారుడు కరీంనగర్ జిల్లా ఆముదాలపల్లికి చెందిన పెద్దపల్లి అభిచరణ్ చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... టీఎస్ 22 బి 0090 నంబర్‌గల కారులో పెద్దపల్లి అభిచరణ్‌తోపాటు బండ గణేష్, తోట అక్షిత్, గుజ్జుల నందు, కె.అంజి, బద్దం సిద్దార్థరెడ్డి అందరూ కలిసి ఆదివారం రాత్రి 11గంటల సమయంలో కారును బద్దం సిద్దార్థరెడ్డి నడుపుతు హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్లుతుండగా జనగామ బైపాస్ దాటిన తరువాత సిద్దార్థరెడ్డి కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ ముందు వెళ్లుతున్న వాహనం తప్పించే క్రమంలో తాము ప్రయాణించే వాహనం అదుప్పడంతో పట్టికొట్టింది. అందులో ఉన్న సిద్దార్థరెడ్డి, అంజి, నందులకు గాయాలు కాగా అక్షిత్ 108కి ఫోన్ చేయగా వారిని అంబులెన్స్‌లో జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్సనిమిత్తం తరలించగా సిద్దార్థరెడ్డి చికిత్సపొందుతూ మృతిచెందినట్లు వైద్యులు సూచించినట్లు తెలిపారు. నందు, అంజిలను మెరుగైన చికిత్సకోసం వరంగల్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా, సంఘటనలో సిద్దార్థరెడ్డి కారును అతివేగంగా అజాగ్రత్తగా నడిపడంతోనే ఈ ప్రమాదం నెలకొన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# దివ్యాంగులు సదరంక్యాంపులో పాల్గొనేందుకు స్లాట్‌బుకింగ్ చేసుకోవాలి

## - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వసంత

*జనగామ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :*

దివ్యాంగులు సదరంక్యాంపులో పాల్గొనేందుకు మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ కొత్త వారికి నిరంతరంఅని, రెన్యూవల్ చేసుకునే వారు ఈనెల 21వ తేదీ మంగళవారం ఉదయం 11:30 గంటలకు స్లాట్‌బుక్ చేసుకోవచ్చునని జిల్లా గ్రామీణఅభివృద్ధి అధికారి ఎన్.వసంత తెలిపారు.సదరంక్యాంపులో మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే రెన్యువల్స్ 24వ తేదీన 5 దృష్టి లోపం, 10 వినికిడి లోపం, 28, 30 తేదీలలో ఆర్థో 20, 29వ తేదీన 25 మానసిక మొత్తంగా 60 ఉన్నాయని, ఈనెలలో కొత్త వారు మీసేవలో స్లాట్ బుక్ చేసుకొని వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నవారికి 410మందికి అవకాశం ఉందన్నారు. అర్హులైన సంబంధిత వికలాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకున్న వారి ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో కొత్తవారికి, రశీదులోఉన్న తేదీలలో రెన్యూవల్ వారికి ఆయా తేదీలలో మీసేవ రసీదు, డాక్టర్ రిపోర్ట్‌లు, ఆధార్‌కార్డ్ తో ఫోటోలు, ఎక్స్‌రేలతో జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ జనగామలో ఏర్పాటు చేసిన వికలాంగుల సదరం క్యాంపుకు హాజరుకావాల్సిందిగా కోరారు. మీసేవ లో స్లాట్ బుకింగ్ కు రూ.35లు మాత్రమే చెల్లించాలని, అంతకంటే ఎక్కువ రుసుము తీసుకున్న నిర్వహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. సదరం సర్టిఫికెట్‌లో ఒకసారి తిరస్కారానికి గురైన వారి వివరాలు ఐ.డి. సాఫ్ట్ వేర్‌లో తొలగింప బడదని తెలిపారు. ప్రస్తుతం వాస్తవంగా ఉన్న వికలాంగులు అపిలేట్ మేరకు జిల్లా ఆసుపత్రి లోని మెడికల్‌బోర్డ్ ను సంప్రదించాలన్నారు.జిల్లా లోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8008202287, 9866460830 నంబర్ లకు కాల్ చేయవచ్చునని తెలిపారు.

# చౌడారం పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ రూరల్, జనవరి 20 ప్రభాతవార్త :*

జనగామ మండలం చౌడారం గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కస్తూర్బాగాంధీ బాలికావిద్యాలయం స్పెషల్ ఆఫీసర్ డి.రాణి ఒక ప్రకటనలో తెలియచేశారు. దరఖాస్తు చేసుకునే వారి విద్యార్హత 7వ తరగతి చదివి ఉండాలని, అదేవిధంగా జనగామ మండలానికి చెందిన అర్హత గల మహిళా అభ్యర్థులు ఈనెల 22వ తేదీ సాయంత్రం 4గంటల లోపు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు 9010931250 / 8985027380 నంబర్లను సంప్రదించాలన్నారు.

# గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త :*

గురుకులాల్లో ప్రవేశాలకొరకు ఐదో తరగతి నుంచి 8వతరగతితో పాటు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మైనార్టీకోటాలో ఫస్ట్ కం ఫస్ట్ బేసిస్ అడ్మిషన్, నాన్ మైనార్టీ కోటాలో లక్కీడిప్ ద్వారా సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు.జనగామలోని శామీర్‌పేట, స్టేషన్‌ఘనపూర్ మండలం నమలిగొండలలో స్కూల్ కం కళాశాలలలో విద్య అభ్యసించేందుకు 2025-26 విద్యా సంవత్సరంనకు అర్హులైన వారు "టీఎంఆర్ఇఐఎస్.తెలంగాణ.జీఓవి.ఇన్" లో 2025, ఫిబ్రవరి 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు ఆయా మైనారిటీ గురుకులాల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన గోనె యువరాజు

*నర్సంపేట, జనవరి 20, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను పట్టణానికి చెందిన బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యువరాజు వరంగల్ జిల్లాలో పలు కార్మిక సంఘాల సమస్యలపై కేటిఆర్‌ఎస్‌కు వివరించినట్లు తెలిపారు. ఇందుకు కేటిఆర్ స్పందిస్తూ కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేయాలని అందుకోసం తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని చెప్పినట్లు యువరాజు తెలిపారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

## - గుడుంబా తయారు చేస్తే పీడీ యాక్టు

## -ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్సు, ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో దాడులు

*నల్లబెల్లి, జనవరి 20, ప్రభాతవార్త*

గుడుంబా తయారు చేసిన, విక్రయించినా ఎంతటి వారిపై అయినా పీడీ యాక్టు నమోదు చేస్తామని ఎన్‌ఫోర్సుమెంట్ టాస్క్‌ఫోర్సు సిఐ నాగయ్య, నర్సంపేట ఎక్సైజ్ సిఐ మహేష్‌రెడ్డి స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని నందిగామ, రేలకుంట జంట గ్రామాల్లో విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ టాస్క్ ఫోర్సు, ఎన్ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్సు, స్థానిక పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశానుసారం



సోమవారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి పలువురిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 1300 లీటర్ల బెల్లంపానకంను ద్వంసం చేసి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు, నిందితులపై కేసు నమోదు చేసినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇకపై గుడుంబా తయారు చేసినా విక్రయించినా వారు ఎంతటి వారైనా సరే వారిపై కేసు నమోదు చేయడంతో పాటు పీడీ యాక్టు నమోదు చేస్తామని నింధితులకు హెచ్చరించారు. ముందుగా రెండు గ్రామాలను చుట్టు ముట్టిన పోలీస్, టాస్క్‌ఫోర్సు, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు, సిబ్బంది గుడుంబా తయారి దారుల ఇండ్లలో సోదాలు నిర్వహించి వారి వ్యవసాయ భూములతో పాటు వాకిళ్లలో భూమిలో పాతిపెట్టిన చెక్కెర, పానకం డ్రమ్ములను వెలికి తీసి ద్వంసం చేశారు. అనంతరం కేసులు నమోదు చేసినట్లు ఎన్ఫోర్స్‌మెంట్ సీఐ నాగయ్య, నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి, టాస్క్‌ఫోర్సు ఎస్ఐ రమాదేవి, స్థానిక ఎస్ఐ గోవర్ధన్ పేర్కొన్నారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐ శిరీష, పోలీస్, ఎన్ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్సు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన మోర్తాల రాజేశ్వర్‌రావు అత్తమ్మ లాసాని రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కాగా దేశాయిపల్లి గ్రామానికి చెందిన మోర్తాల నర్సింగరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయన్నారు. ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ పరామర్శించారు. ఈ పరామర్శలో మాజీ ఎంపిటిసి మోర్తాల రాజు, నాయకులు కుడుతాల రాజీరు, నాయకులు పాశం పోశాలు, కందికొండ రవీందర్, నల్లబెల్లి శోభన్, బూస రమేష్, రవి, సల్ల కిషన్, రాజు, ఇమ్మడి పవన్, కళ్యాణ్, కందికొండ రామ్, బోయిన కృష్ణమూర్తి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

*దుగ్గొండి, జనవరి 20, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ముందుగా రక్తపూత



బీపీ, షుగర్, పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే నాణ్యమైన వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, మందులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, ఏఎన్ఎంలు ప్రభావతి, ఆశాలు పాల్గొన్నారు.

# నేటి నుండి పంచాయితీల్లో గ్రామ సభలు

*వీణవంక, ప్రభాత వార్త:*

నేటి నుండి ఈనెల 24 వరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న రైతు భరోసా, ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కా ం ్ డ ల ె ్ప



మండలంలోని 26 గ్రామ పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఎం. శ్రీధర్, తహశీల్దార్ జి. శ్రీనివాస్ లు సోమవారం తెలిపారు. అందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయంలో మండల, గ్రామ పంచాయితీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీణవంక మండలాన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల్లో అర్హులైన లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. గ్రామ సభలు నిర్వహించే రోజు ప్రజలకు తెలిసేలా కార్యదర్శులు దండోరా వేయించడం జరుగుతుందన్నారు. గ్రామ సభలు జరిగే రోజు ఆయా గ్రామాల్లోని ప్రజలు హాజరై సమాచారాన్ని తెలియజేయడంతో పాటు సరైన లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కరణ్ కుమార్, ఉప తహశీల్దార్ నిజామొద్దేన్, ఎంపీఓ సురేందర్, పశు వైద్యాధికారి శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడిపై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

తుక్కుగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంబాలపల్లి రాములుపై ఇటీవల జరిగిన దాడికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కమలాపూర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కుల, మత విభేదాల కారణంగా తమపై ఇటీవలి కాలంలో దాడులు పెరుగుతున్నాయని ఉపాధ్యాయులు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే నిందితులను గుర్తించి శిక్షించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల యుటిఎఫ్, టిపిటిఎఫ్, డిటిఎఫ్ మొదలగు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాములుపై దాడిని ఖండిస్తూ న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.

# వలస గిరిజనేతరుల వల్ల గిరిజన చట్టాలకు ముప్పు

**అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన..**

**ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..**



**వాజేడు ప్రభాత వార్త.** అధికారుల సహకారం తోనే వలస గిరిజనేతరుడు అనుమతి లేని అక్రమ నిర్మాణం చేస్తున్నాడని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. సోమవారం చెరుకూరు గ్రామం లో మండల అధ్యక్షులు మొడెం నాగరాజు అధ్యక్షతన గ్రామ ప్రజలతో సమావేశం జరిగింది. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా గిరిజనేతరుడు భవన నిర్మాణం చేస్తూ ఉంటే నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కున్నట్లు మండిపడ్డారు. ఇచ్చిన నోటీసుకు పదిహేను రోజుల్లో ఎటువంటి వివరణ ఇవ్వకుండా గిరిజనేతరుడు శనివారం రాత్రి స్లాబ్ వేయడానికి అధికారుల హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నోటీసు ని ఏ మాత్రం ఖాతరు చేయకుండా స్లాబ్ వేస్తె ఎటువంటి చర్యలు లేవన్నారు. గత ఇరవై రోజులుగా ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి నిర్మాణం చేస్తూ ఉంటే రెవిన్యూ, మండల పరిషత్, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోకపోవడం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ టి ఆర్, పంచాయతీ రాజ్ చట్టాలను అధికారులు అమ్ముకుంటున్నారా అని ప్రశ్నించారు. తమ చట్టాలను కాపాడాలని స్థానిక ఆదివాసీలు అధికారులను కోరుతుంటే బెదిరింపు చర్యలకు పాల్పడం ఏమిటన్నారు. గిరిజనేతరులు బ్రతక వద్దా..?, బీసీ లు బ్రతక వద్దా..? 1/70 లేదు ఏమి లేదు అందరు సమానం అని ఆ అధికారి గిరిజనేతరులకు వత్తాసు పలుకడం సరికాదన్నారు. ఎవరు ఎలా, ఎక్కడ బ్రతకాలి అనేది రాజ్యాంగం నిర్ణయిస్తుందని అన్నారు . అధికారులు కాదని పేర్కొన్నారు. ఆదివాసీలు ఎవరికీ వ్యతిరేకం కాదు అన్నారు.ఎటువంటి ఆపేక్ష, బంధు ప్రీతి లేకుండా చట్టబద్ధంగా అధికారులు పని చేయాలన్నారు. ఐదో షెడ్యూల్ లోని ప్రత్యేకమైన రాజ్యాంగ బద్ధ పాలన ఉంది అన్నారు. ఇక్కడ ప్రత్యేక మైన చట్టాలు ఉన్నాయని వివరించారు. గిరిజన చట్టాలను, గిరిజనుల మనోభావాలను దెబ్బతిసేలా మాట్లాడడం అత్యంత బాధాకరం అన్నారు. గిరిజనులకు, గిరిజన చట్టాలకు రక్షణ కల్పించాల్సిన ఆ అధికారి గిరిజనేతరుల పక్షాన మాట్లాడడం ఆదివాసీలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. గిరిజన చట్టాల పైన, గిరిజనుల పైన మర్యాద లేని అధికారులు ఏజెన్సీ ప్రాంతం లో ఉండాల్సిన అవసరం లేదన్నారు. తమకు సంబంధం లేని విషయాల పైన గిరిజనేతరులు ఇచ్చిన తప్పుడు మాటలు విని గిరిజనుల పైన విరుచుకు పడడం తగదన్నారు.ఏజెన్సీ చట్టాల పైన అవగాహన లేకుండా మాట్లాడరాదు అన్నారు . ఆదివాసీల అస్థిత్వం కోసం కేంద్ర ప్రభుత్వం తో పోరాటం చేసి పెసా చట్టాన్ని తెచ్చిన ఐ ఏ ఎస్ అధికారి బీడీ శర్మ ను, ఆదివాసీల పక్షాన న్యాయ పోరాటం చేసి వేలాది ఎకరాల భూములను ఇప్పించిన బాలగోపాల్ లను ఆదివాసీలు తమ గుండెల్లో నింపు కున్నారని గుర్తు చేశారు. విదేశీయుడు అయిన మానవ తత్వ శాస్త్ర వేత హేమండార్ఫ్ ని దేవుడి లాగా కొలుస్తారని తెలియజేసారు. ఆదివాసీల పక్షాన నిలిచే ఏ అధికారిని అయినా ఆదివాసీలు మర్చిపోరని అన్నారు. ఎల్ టి ఆర్, పెసా చట్టాల ఉల్లంఘనకు కారకులైన రెవిన్యూ, పంచాయతీ రాజ్ అధికారుల పైన త్వరలోనే రాష్ట్ర న్యాయస్థానం లో కేసు వేయనున్నట్లు తెలిపారు. గత ఇరవై రోజులుగా గిరిజన చట్టాలను అమలు చేయాలని ఆదివాసీలు పోరాటం చేస్తున్నారని అన్నారు. సాగు నీటి కాలువలో వలస గిరిజనే తరులు నిర్మాణాలు చేస్తూ ఉంటే అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ఈ అంశం పైన జాతీయ ఎస్సి ఎస్టీ కమిషన్ ను కలుస్తామని పేర్కొన్నారు. అలాగే గిరిజన చట్టాలని లెక్క చేయకుండా నిర్మాణం చేస్తున్న వలస గిరిజనేతరుడి పైన ఎస్సి ఎస్టీ కేసు పెడతామని తెలిపారు. అక్రమ నిర్మాణం చేస్తూ ఉన్న అడ్డుకోని అధికారుల పైన జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాల పైన అవగాహన, గౌరవం లేని అధికారులను తక్షణమే బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ని కోరినారు.నాయకులు మహేష్, గ్రామ ఆదివాసీలు ఆదిత్య, యుగంధర్, ఈశ్వర్ రావు, ప్రసాద్, మల్లికార్జున్, జగపతి, రామకృష్ణ, సర్వేశ్వర్ రావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క**



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సుమారు రూపాయలు ఒక కోటి తో నిర్మించిన పిఏసిఎస్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం పిఏసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కూకటిగా నెరవేర్చుకుంటూ వచ్చామని రుణమాఫీ చేసి రైతులకు వెన్ను దన్నుగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని ఆమె తెలిపారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తామని సీతక్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ బానోత్ రవిచందర్, టిపిసిసి సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చేన్నోజు సూర్యనారాయణ, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిల్కురి ఐలయ్య, జంగిలి రవి, సుమలత, కొంపెల్లి రమణారెడ్డి, రామాచారి, బుర్ర సమ్మయ్య, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, సింగల్ విండో డైరెక్టర్లు రామిల్ల రాజేందర్, సంపత్, ఇటికాల రాధ, మండల రమణారెడ్డి, పిఏసిఎస్ సీఈవో యాసం శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణిచేయాలి!!

**తాడ్వాయిప్రభాతవార్త(20జనవరి)** పేదలకు ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలను కనీసం మీరైన చొరవతీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.మండలంలోనికాటాపురం గ్రామంలో పేదలను ఎంపికచేసి అప్పటి కలెక్టర్ వీళ్లకు తహల్దార్ ద్వారాపట్టాలు ఇచ్చారని తెలిపారు టిఆర్ ఎస్ ములుగు ఇంచార్జీ బడేనాగజ్యోతి కలెక్టర్ దివాకర్ టి ఎస్ కు వినతిపత్రం సమ ర్పించారు. తాడ్వాయి మండలంలోని కాటాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు వెంటనే ఇంటి స్థలాలను మండలంలోని కాటాపురం నిరుపేదలకు 2023లో ఇళ్ల స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు.సర్వే నంబర్ 147 లో 108 మంది నిరుపేద కుటుంబాలకు 75 గజాల చొప్పున ఇంటి స్థలాలను మంజూరు చేశారన్నారు. ఇంటి స్థలాలను అర్హులైన లబ్ధిదారులకు అప్పగించే సమయంలో ఎన్నికలు రావడంతో ఇళ్ల స్థలాలను అప్పగించడంలో జాప్యం జరిగిందన్నారు. మండల రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో నేటికీ లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను అందుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. 15 రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు బడే నాగజ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, మాజీ సర్పంచులు పులి నర్సయ్య, పుల్లూరి గౌరమ్మ ,మాజీ ఎంపీటీసీ దానక నర్సింగరావు, పిఏసీఎస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, సయ్యద్ హుస్సేన్, సాయిరి లక్ష్మీనర్సయ్య, లంజపెల్లి రాంబాబు పుల్లూరి రమ తో పాటు 50 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.




# రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతుంది**

**ప్రజల సంక్షేమానికి ప్రభుత్వ చర్యలు**

**గ్రామ సభల్లో పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి**

**వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు**



**ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :** రేషన్ కార్డులు ప్రక్రియ నిరంతరం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని వెంకటాపూర్ తాసిల్దారు గిరిబాబు తెలిపారు. తా డువాయి తాసిల్దారుగా ఎంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించిన గిరిబాబు ఇటీవల వెంకటాపూర్ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ప్రభాతవార్త విలేకరితో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టిందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతుందని ఆయన అన్నారు. ఇటీవల జారీ అయిన లిస్టులో పేరు లేని వారు కూడా గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్ని రకాలుగా అర్హత ఉంటే వారికి కూడా తప్పకుండా రేషన్ కార్డు అందుతుందని ఆయన తెలిపారు.

# పిఏసిఎస్ చైర్మన్ కుమారస్వామిని సన్మానించిన మంత్రి సీతక్క

***ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :***



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వెంకటాపూర్ చైర్మన్ కాసర్ల కుమార స్వామిని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సోమవారం సన్మానించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో పిఏసిఎస్ భవనము కార్యాలయము స్టోరేజీ గిడ్డంగిలను ఎంతో శ్రమకు వచ్చి చైర్మన్ నిర్మించడం అభినందనీయమని ఆమె అన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సబావేదికన సీతక్క చైర్మన్ కుమారస్వామిని శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ సీతారామారావు, డైరెక్టర్లు రామిల్ల రాజేందర్, ఇటికాల రాధా, మందల రమణారెడ్డి, సంపత్, సీఈవో శంకర్, పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ గౌడ్ సన్మానించిన మంత్రి సీతక్క

***ములుగు, జనవరి 20, ప్రభాతవార్త :***



గౌడ సంఘం జిల్లా అధ్యక్షున్ని సన్మనించిన మంత్రి సీతక్క తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎంపికైన తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ను శాలువాతో సన్మానించిన పంచాయితి రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క. సోమవారం రోజున ములుగులోని మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాంత్ ను సీతక్క అభినందించారు. యువత ముందుకు రావాలని సమాజ సేవలో, సమాజ హితం కోసం పనిచేయాలని కోరారు. కులవృత్తులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ఎన్నో చేయూత కార్యక్రమాలను నిర్వహిస్తుందని, కుల వృత్తుల వారు వాటిని ఉపయోగించుకోవాలని సీతక్క అన్నారు. తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ సీతక్క తో మాట్లాడుతూ గౌడల సమస్యలపై రాజకీయాల కతీతంగా జాతి కోసం పని చేయాలని, ప్రభుత్వం సంక్షేమ పధకాలు అందించాలని కోరారు. తాటి గీత కార్మికులకు ఎజెన్సీ ప్రాంతాలలో సొసైటీలను ఎర్పటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహన్ని ఎర్పటు చేయాలని అన్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌడ ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ , అంతటి రమేష్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.